www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
సోమవారం 10 మార్చి 2025
సంపుటి :06 సంచిక : 280 , పేజీలు : 12 వెల:రూ.5/-
తెలుగు దినపత్రిక
TELANGANA, ANDHRA PRADESH



# చేనేత కార్మికులకు రుణమాఫీ చేస్తాం

- సీఎం రేవంత్ రెడ్డి





- రైతన్న లాగా నేతన్న లకు ప్రభుత్వం అండగా ఉంటుంది
- ఇప్పటికే 1.30 కోట్ల చీరెలకు ప్రభుత్వం చేనేత సంఘాలకు ఆర్డర్లు
- చేనేత కార్మికుల రుణమాఫీ కోసం 33 కోట్ల రూపాయల విడుదలకు ప్రభుత్వ నిర్ణయం
- ఆసిఫాబాద్ మెడికల్ కళాశాలకు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెడతాం

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 9:**

రాష్ట్రంలో చేనేత కార్మికులకు రుణమాఫీ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు, ఇప్పటికే చేనేత కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ పథకాన్ని ప్రవేశపెట్టిందని అందుకు సంబంధించిన 33 కోట్ల రూపాయల నిధులకు ప్రాథమికంగా అనుమతులను ఇచ్చినట్లుగా సీఎం తెలిపారు,రాష్ట్రంలో



2 లో..




## ఛాంపియన్స్ ట్రోఫీ విజేత
# టీమిండియా

- 4 వికెట్ల తేడాతో ఇండియా విన్
- 252 పరుగుల టార్గెట్ ను 49 ఓవర్లలో కొట్టేసిన రోహిత్ సేన
- రాణించిన హిట్ మ్యాన్... కీలక ఇన్నింగ్స్ ఆడిన శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్

**వెలుతురు, హైదరాబాద్ , మార్చి 9:**
రోహిత్ శర్మ నాయకత్వంలోని టీమిండియా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో విజేతగా నిలిచింది. ఇవాళ దుబాయ్ లో న్యూజిలాండ్ తో జరిగిన ఫైనల్లో టీమిండియా 4 వికెట్ల తేడాతో విజయకేతనం ఎగురవేసింది. కివీస్ నిర్దేశించిన 252 పరుగుల లక్ష్యాన్ని టీమిండియా మరో ఓవర్ మిగిలుండగానే ఛేదించింది. కోహ్లీ తప్ప మిగతా ప్రధాన బ్యాటర్లందరూ రాణించిన వేళ... 49 ఓవర్లలో 6 వికెట్లకు 254 పరుగులు చేసి ఛాంపియన్స్ ట్రోఫీలో ఛాంపియన్ గా నిలిచింది.

2 లో..

## ములుగు జిల్లా అభివృద్దే లక్ష్యం

- ములుగు జిల్లా ఉన్నతాధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి సీతక్క




**వెలుతురు, ములుగు జిల్లా, మార్చి 9:**
ములుగు జిల్లా ను అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మంత్రి సీతక్క తెలిపారు, ఆదివారం నాడు ములుగు జిల్లా కేంద్రంలో జిల్లా అధికారులు మరియు వివిధ ఇంజనీరింగ్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశంను మంత్రి సీతక్క నిర్వహించారు, ఈ ములుగు జిల్లా అభివృద్ధి పనుల

2 లో..

## కాంగ్రెస్ పార్టీ ఎంఎల్సీ అభ్యర్థులు గా అద్దంకి, శంకర్ నాయక్, విజయ శాంతిలు







- కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గ్రీన్ సిగ్నల్

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 9:**
రాష్ట్ర అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించిది, ఈ మేరకు ఏ ఐ సీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ ఓ ప్రకటన విడుదల చేశారు,అయితే కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన జాబితాలో ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన అద్దంకి దయాకర్, శంకర్ నాయక్ లు కాగా మరో ఒకనేత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు విజయశాంతిని ఏ ఐ సిసి అధికారికంగా ప్రకటించింది, కాగా వీరు సోమవారం నాడు నామినేషన్ వేయనున్నట్లుగా ప్రకటించారు, ఇది

2 లో..

## కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకున్న మంత్రి పొన్నం

- కుటుంబ సభ్యులతో కలిసి బోనం సమర్పించిన మంత్రి ప్రభాకర్

( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు,సిద్దిపేట జిల్లా, మార్చి 9:**
కొమురవెల్లి శ్రీమల్లికార్జున స్వామి వారిని కుటుంబ సమేతంగా ఆదివారం నాడు దర్శించుకున్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ,ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కుటుంబం తరపున మల్లన్న స్వామి వారికి బోనం సమర్పించుకుని మొక్కులు చెల్లించుకున్నారు, అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఉగాది వరకు జరిగే కొమురవెల్లి మల్లన్న ను కుటుంబ



సమేతంగా దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యావత్ తెలంగాణ సుభిక్షంగా మంచి

2 లో..



## ప్రపంచమంతా భారతదేశం వైపు చూస్తుండి

- హిందువుల యొక్క పండగలపై ప్రపంచమంతా చర్చ జరుగుతుంది.
- ఎమ్మెల్యే పాయల్ శంకర్

2 లో..

**ఆదిలాబాద్ వెలుతురు మార్చి 09:**
ఆదిలాబాద్ తాటిగూడ లో నూతన రామాలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.

## మూడు నెలల్లో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులు ప్రభుత్వం మొదలు పెట్టాలి

- లేదంటే 10వేల మందితో భారీ ధర్నా చేస్తాం.
- ఆయిల్ పామ్ ప్రతీ గింజ కొనే బాధ్యత ప్రభుత్వానిదే..
- ఆయిల్ పామ్ రైతులకు అండగా ఉండి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం.
- నీకు రైతులు ముఖ్యమా ప్రైవేటు కంపెనీ వ్యక్తులు ముఖ్యమా ఇంద్రకరణ్ రెడ్డి
- మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మతి భ్రమించి మాట్లాడటం సరికాదు.
- ఇంద్రకరణ్ రెడ్డి మీరు ఏ పార్టీలో ఉన్నారో మీకైన అర్థమౌతుందా.
- నిర్మల్ లో గత పదేళ్లలో మీరు చేసిన అక్రమాలు ప్రజలు మరువలేదు.
- బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**నిర్మల్ వెలుతురు మార్చి 09:**
మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి వయసు మీదపడి మతి భ్రమించి మాట్లాడటం సరికాదని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇష్టా రీతిన అక్రమాలు, భూ కబ్జాలు, చేసి జిల్లాను అస్తవ్యస్తంగా చేసారని మండి పడ్డారు.గత ప్రభుత్వ హయాంలో పామ్ ఆయిల్ కంపెనీకి 40 ఎకరాల ప్రభుత్వ భూమిని సొంత పార్టీకి చెందిన ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టింది వాస్తవం కాదా. సిద్దిపేటలో ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ కు ఆయిల్ పామ్ ఫ్యాక్టరీనీ ఇచ్చినపుడు, నిర్మల్ లో ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడంలో ఆంతర్యం ఏమిటి. గతంలో మంత్రిగా పనిచేసిన ఇంద్రకరణ్ రెడ్డి పాక్ పట్ల గ్రామంలోని తన వ్యవసాయ క్షేత్రం సమీపంలో ఓ ప్రైవేటు కంపెనీకి తక్కువ ధరకు ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ కొరకు భూములు ఇప్పించింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. కేవలం కమిషన్లకు ఆశపడి భూములను అప్పనంగా అప్పగించారని విమర్శించారు. ప్రైవేట్ ఫ్యాక్టరీలు ఇచ్చే కమిషన్లతో రైతులతో కలిసి ధర్నా చేస్తానని చెప్పడం సిగ్గుచేటన్నారు. 100 గజాలు పేదలకు ఇల్లు కట్టుకోవడానికి ఇవ్వడానికి చేతకాదు

2 లో..



## యుద్ధ ప్రతిపాదికన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు ,హైదరాబాద్ బ్యూరో, మార్చి 9:**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో మరింత వేగం పెంచాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా యుద్ధ ప్రతిపాదికన లబ్ధిదారులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు.రెండు, మూడు రోజుల్లో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.ఆదివారం రాత్రి మంత్రి తన నివాసంలో రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా

2 లో..

## ఖమ్మం జిల్లా వేసవి దృష్ట్యా సాగు, తాగునీరు పై ఇంచార్జ్ మంత్రి వెంకట్ రెడ్డి సమీక్ష సమావేశం

- పాల్గొన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి , మంత్రులు తుమ్మల, పొంగులేటి లు, ఎంపీ, ఎమ్మెల్యే లు



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు,హైదరాబాద్ బ్యూరో, మార్చి 9:**
ఖమ్మం జిల్లా ఇన్చార్జ్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నివాసంలో ఆదివారం నాడు ఖమ్మం జిల్లా ప్రజా ప్రతినిధులు సమావేశం జరిగింది, ఈ సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, ఎంపీ రామసహాయం రఘు రాం రెడ్డి, ఎమ్మెల్యే లు పాల్గొన్నారు ఈ సమావేశంలో వారు జిల్లా లో రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని జిల్లాలో తాగునీరు,

2 లో..



## వివాహ వేడుకలో పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, మార్చి 9:**
కేంద్ర మంత్రివర్యులు గంగాపురం కిషన్ రెడ్డి ఆదివారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపాలిటీ బొంగులూరు లోని ప్రమిద కాన్వెన్షనల్ హాల్లో కిషన్ రెడ్డి మేనమరదలు కొత్తపెల్లి పుష్ప కృష్ణా రెడ్డి కూతురు వివాహానికి హాజరై వధూవరులను (శ్రీజ ,అరవింద్). లను ఆశీర్వదించారు, ఈ పెళ్లి వేడుకలో బోసుపల్లి ప్రతాప్, లచ్చి రెడ్డి, శ్వేత శ్రీనివాస్ రెడ్డి, విఠల్ రెడ్డి, శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు,

(మొదటి పేజీ తరువాయి..)

## ఛాంపియన్స్ ట్రోఫీ విజేత టీమిండియా

చివర్లో రవీంద్ర జడేజా విన్నింగ్ షాట్ గా బౌండరీ కొట్టడంతో టీమిండియా ఆటగాళ్లు డ్రెస్సింగ్ రూం నుంచి మైదానంలోకి పరుగులు తీశారు. ఈ మ్యాచ్ లో న్యూజిలాండ్ ఆటను కూడా తక్కువ చేయలేం. ఆ జట్టు సాధించింది 251 పరుగులే అయినప్పటికీ, ఆ స్కోరును కాపాడుకునేందుకు చివరి వరకు పట్టువిడవకుండా పోరాడింది. అయితే, భారత బ్యాట్స్ మెన్ పట్టుదల ముందు కివీస్ ఎత్తుగడలు పనిచేయలేదు. టీమిండియా ఇన్నింగ్స్ చూస్తే... కెప్టెన్ రోహిత్ శర్మ ముందుండి ఇన్నింగ్స్ నడిపించాడు. హిట్ మ్యాన్ 83 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సులతో 76 పరుగులు చేశాడు. మరో ఓపెనర్ శుభ్ మన్ గిల్ 31 పరుగులు చేయగా... మాంచి ఫామ్ లో ఉన్న శ్రేయస్ అయ్యర్ 62 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సులతో 48 పరుగులు చేశాడు. అక్షర్ పటేల్ 29, కేఎల్ రాహుల్ 34 (నాటౌట్), జడేజా 9 (నాటౌట్) తలో చేయి వేసి టీమిండియాను గెలుపు తీరాలకు చేర్చారు. కివీస్ బౌలర్లలో మిచెల్ శాంట్నర్ 2, మైకేల్ బ్రేస్వెల్ 2, కైల్ జేమీసన్ 1, రచిన్ రవీంద్ర 1 వికెట్ తీశారు. కాగా, ఈ టోర్నీలో టీమిండియా ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు. అంతేకాదు, టోర్నీలో ఒక్కసారి కూడా టాస్ గెలవకుండానే ఏకంగా టైటిల్ నెగ్గడం విశేషం.

## ములుగు జిల్లా అభివృద్దే లక్ష్యం

వేగవంతం, పునరుద్ధరణ, రహదారి పనుల పురోగతిపై చర్చించారు, జిల్లాలో ప్రాజెక్టులను సమర్థవంతంగా అమలు చేయడానికి అధికారులకు మంత్రి సీతక్క దశ దిశను అధికారులకు సూచించారు . ములుగు జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ప్రజలకు ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు, ఈ సమీక్ష సమావేశంలో కలెక్టర్ తో పాటు జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు,

## కాంగ్రెస్ పార్టీ ఎంఎల్సీ అభ్యర్థులు గా అద్దంకి, శంకర్ నాయక్, విజయ శాంతిలు

ఇలాఉండగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నుండి ఇద్దరికి ఎంఎల్ సి లుగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అవకాశం కల్పించడం తో ఉమ్మడి నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో జోష్ పెరిగింది, పై గా కాంగ్రెస్ పార్టీ లో ఎంతో కాలంగా కొనసాగుతున్న ఎస్సీ అద్దంకి దయాకర్, ఎస్టీ నాయకుడు శంకర్ నాయక్ లకు కాంగ్రెస్ ఎంఎల్ సి లుగా అవకాశం ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తంచేస్తున్నారు, అలాగే కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత విజయ శాంతి కి తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని కాంగ్రెస్ పార్టీ లో అసంతృప్తి వ్యక్తం అవుతున్న నేపథ్యంలో ఆమె కు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మద్దతు తెలుపుతూ ఎంఎల్ సి గా అవకాశం కల్పించింది, అలాగే మరో ఎంఎల్ సి అభ్యర్థి గా ఏ వారికి అవకాశం ఇస్తుందో వేచి చూడాల్సిందే.

## ప్రపంచమంతా భారతదేశం వైపు చూస్తుండి

అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సనాతన ధర్మంపై రీసెర్చ్ జరుగుతుందన్నారు. సనాతన ధర్మంలో పుట్టడం మనం చేసుకున్న అదృష్టమన్నారు. కావున ప్రతి ఒక్కరూ ఐక్యతగా ఉండాలని పేర్కొన్నారు. కలిసికట్టుగా ఆలయ నిర్మాణం చేసుకున్న కాలనీవాసులకు అభినందనలు తెలిపారు కార్యక్రమంలో బిజెపి నాయకులు నగేష్ సన్నీ అశోక్ రెడ్డి. విశాల్ శివ . పాల్గొన్నారు

## యుద్ధ ప్రతిపాదికన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక



సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లా పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ పాలనలో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల ను నిర్మించి ఇవ్వడమే ఈ ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం. ప్రభుత్వ లక్ష్యాలకు, ఆలోచనల ప్రకారం కలెక్టర్లు పనిచేయాలి.ఇందిరమ్మ ఇండ్ల పథకంలో కలెక్టర్లు మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలి. ఇందిరమ్మ ఇండ్ల పథకం పై కలెక్టర్లకు ఏమైనా సందేహాలు ఉంటే నేరుగా తనను సంప్రదించాలి. కాలయాపన చేయకూడదు. లబ్ధిదారుల ఎంపికలో స్థానిక శాసన సభ్యుల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకొని కలెక్టర్ లే తుది నిర్ణయం తీసుకోవాలి. ఎంపికలో నిరుపేదలకు అత్యంత ప్రాధాన్యత నివ్వాలి,నిర్మాణం పూర్తి అయిన 2 బి హెచ్ కే ఇండ్ల కు లబ్ధిదారులను ఎంపిక చేయాలి. అసంపూర్తిగా ఉన్న వాటిని కాంట్రాక్టర్లు పూర్తి చేయని పక్షంలో లబ్ధిదారులే పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకోవాలి.వచ్చే వేసవిని దృష్టిలో పెట్టుకొని సాగునీరు, త్రాగునీరుకు ఎలాంటి కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి.వరంగల్ జిల్లాలోని ఎయిర్ పోర్ట్, ఔటర్ రింగ్ రోడ్డు, ఇన్నర్ రింగురోడ్డు కు భూసేకరణ ను వేగవతం చేయాలని మంత్రి పొంగులేటి ఆదేశించారు.

## ఖమ్మం జిల్లా వేసవి దృష్ట్యా సాగు, తాగునీరు పై ఇంచార్జ్ మంత్రి వెంకట్ రెడ్డి సమీక్ష సమావేశం

సాగునీరు, విద్యుత్ వంటి అంశాలపై జిల్లా ప్రజాప్రతినిధులతో చర్చలు జరిపారు, జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను మరింత వేగంగా పూర్తి చేసేందుకు అనుసరించాల్సిన విధానాలపై ఈ సమావేశంలో చర్చించినట్లు గా సమావేశం లో పాల్గొన్న సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తెలిపారు,

## కార్మికులకు లేబర్ కార్డుల పంపిణీ




**వెలుతురు, అబ్దుల్లా పూర్ మెట్, మార్చి 9:**
రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని రావి నారాయణరెడ్డి కాలనీ -2 భూ పోరాట సమితి కార్యాలయంలో ఆదివారం నాడు లేబర్ కార్డులు పంపిణీ కార్యక్రమం జరిగింది, ఇందులో భాగంగా కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ముత్యాల యాది రెడ్డి లేబర్ కార్డులను భవన నిర్మాణ కార్మికులు, తాపీ మేస్త్రీలు , ఇతర కార్మికులకు అందజేశారు,ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్ ,ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, సిపిఐ పార్టీ మాజీ కౌన్సిలర్ అజ్మీరా హరి సింగ్ నాయక్ ,బి ఓ సి ,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దాసరి ప్రసాద్ ఆర్ ఎన్ ఆర్ కాలనీ-2 ఇన్చార్జి చిర్రా శేఖర్, ధూపం నిరంజన్, కాసిం, వెంకటేష్, మంగళపల్లి రవి తదితరులు పాల్గొన్నారు,

# కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకున్న మంత్రి పొన్నం



సమృద్ధి వర్షాలతో ప్రజలతో ఆయా ఆరోగ్యాలతో ఉండాలని ఆ మల్లన్న స్వామి వారిని దర్శించుకోవడం కోరుకోనట్లుగా మంత్రి ప్రభాకర్ తెలిపారు, కొమురవెల్లి మల్లన్న అంటే అందరికీ ఇలవేల్పు అందరికీ అండగా నిలబడే వారు కొమురవెల్లి మల్లన్న అని కొనియాడారు, అలాగే రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికి స్వామి వారి ఆశీస్సులు ఉండాలని కోరారు, ఆలయంలో భగవంతుని ఆశీర్వాదం తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు,ప్రజా పాలన లో ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధికి నిర్విఘ్నంగా ఎలాంటి ఆటంకాలు లేకుండా కొమురవెల్లి మల్లన్న ఆశీర్వాదం కావాలని కోరుకోవడం జరిగింది,కొమురవెల్లి మల్లన్న ఉత్తర తెలంగాణ, హైదరాబాద్ ప్రాంతానికే కాక యావత్ తెలంగాణ మొత్తానికి పెద్ద దేవాలయం,భక్తులు వచ్చే వారికి సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ జిల్లా మంత్రిగా మేము ,స్థానిక ఎమ్మెల్యే , ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి దేవాలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నా మన్నారు,మాకు ఆ దేవుడు ఎంత శక్తి ఇస్తే అంత సంకల్పంతో ముందుకు పోతామనీ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు, ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కుటుంబ సభ్యులు, ఆలయ అధికారులు , భక్తులు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు, కొమురవెల్లి మీడియా సమావేశంలో రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కొమురవెల్లి మల్లన్న దర్శనం చేసుకోవడం జరిగింది ప్రకృతి సహకరించి మంచి సమృద్ధి వర్షాలతో పాడి పంటలతో ప్రజలంతా ఆయు ఆరోగ్యాలతో ఉండాలని మల్లన్న ను వేడుకున్నామన్నారు ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలి,ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలకు ఎలాంటి ఆటంకం లేకుండా ఉండాలని




మల్లన్న ఆశీర్వాదం తీసుకున్న5-10 లక్షలకు ఆరోగ్య శ్రీ పెంచుకున్నం,మహిళలకు ఆర్టీసీ ఉచిత విద్యుత్,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ అందిస్తున్నాం,రైతు భరోసా నిధులు విడుదల చేశామని మంత్రి చెప్పారు ,నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు ఈ నెలలో అందిస్తారు.కొత్త రేషన్ కార్డులు. సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తున్నాం, హాస్టల్ పిల్లలకు మెస్ చార్జీలు కాస్మొటిక్ చార్జీలు పెంచాయి, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామనీ చెప్పారు,రెండు లక్షల రైతు రుణమాఫీ చేశాం,మండల మహిళా సమైక్య సంఘాల ద్వారా 600 బస్సులు వస్తున్నాయి.ధాన్యం కొనుగోలు గోడౌన్ రైస్ మిల్ అక్కడే ఉండేలా చేసి మహిళా సంఘాల ద్వారా ఆర్థిక వృద్ధి సాధించడం గ్రామాల్లో తాగు నీటిని ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురండి సమస్య పరిష్కారం కాకపోతే స్థానిక ఎమ్మెల్యే ,మంత్రి దృష్టికి తీసుకురండి.యంగ్ ఇండియా స్పోర్ట్స్ ,యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ లు ఏర్పాటు చేస్తున్నాం,పెట్టుబడులు,తీసుకొస్తున్నం.ట్రిపుల్ ఆర్ తీసుకొచ్చి అభివృద్ధి ప్రతిపక్షాలు విమర్శలకు ఆర్టీసీ లో మొన్ననే డిఎ ఇచ్చాం.కారుణ్య నియామకాలు చేపట్టాం.బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లకు శాసన సభలో చట్టబద్ధం చేస్తాం.తరువాత ఢిల్లి వెళ్లి మద్దతు కోరుతాం.బీసీ కుల గణన లోస్వచ్ఛందంగా సమాచారం సేకరణ జరిగింది.సమాచారం ఇవ్వని వారికి మరోసారి అవకాశం ఇచ్చాం. కుల గణన కు సుప్రీం కోర్టులో అఫిడవిట్ బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది.ఎస్సీ వర్గీకరణ చేస్తున్నాం. అందరి సహకారం కోరుతున్నాం. మండల స్థాయి నాయకులు ఇంకా మమేకం కాకపోవడం వళ్ళే ఇబ్బందులు వస్తున్నాయి. పార్టీ ,ప్రభుత్వం కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్తమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు,ప్రభుత్వం ఏర్పడిన నెల నుండే విమర్శలు చేస్తూ బదనం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు,టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మేం అభ్యర్థిని పెట్టలేదు వాళ్ళు గెలిచిన చెల్లని ఓట్లు కంటే తక్కువే.రంజాన్ గిఫ్ట్ అంటున్న వారికి అవగాహన ఉండాలి.మాకు ఓట్లు వేసిన వారంతా పాకిస్థాన్ వాళ్ళ. ఎమ్మెల్సీ గెలిపించిన గిఫ్ట్ ఇస్తే ములుగు నుండి మంచిర్యాల వరకు 8 లైన్ల రోడ్డు వేపించు అని మంత్రి పొన్నం ప్రభాకర్ కేంద్ర మంత్రులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు, కరీంనగర్ నుండి తిరుపతి వెళ్లె రైలు ప్రతి రోజు నడిచేలా వేపించండీ నేను ఎంపీగా ఉన్నప్పుడు ఆ రైపును వేపించామన్నారు,నిన్న రైల్వే మంత్రి కి కరీంనగర్ నుండి తిరుపతి వెళ్ళే రైలు రెగ్యులర్ గా నడిపించాలని మరోసారి లేఖ రాశా .లక్షా 80 వేల కోట్ల కాంట్రాక్టు లకు సంక్షన్ లు ఇచ్చుకున్నారు.ప్రభుత్వానికి అందరూ సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు,

# చేనేత కార్మికులకు రుణమాఫీ చేస్తాం

ప్రభుత్వం రైతన్నలకు ఇస్తున్న ప్రాధాన్యం ను నేతలకు సైతం ఇస్తామని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు,ఆదివారం నాడు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో నేతన్నలు ఏర్పాటు చేసిన పద్మశాలీ మహాసభలో సీఎం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ రైతులకు అండగా ఉంటుందని అలాగే నేతలకు అండగా రాష్ట్రంలో ప్రతి నేతన్నల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు,రాష్ట్రంలో డ్వాక్రా మహిళలకు రెండు చీరెలను పంపిణీ ప్రభుత్వం చేస్తున్నట్లుగా అ ఆర్డర్ ను నేత కార్మిక సంఘాలకు ఇచ్చి వారికి 1.30 కోట్ల చీరెల ఆర్డర్ల ఇవ్వనున్నట్లుగా సీఎం ప్రకటించారు,టెక్స్ టైల్ యూనివర్సిటీ కి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టామని అలాగే ఆసిఫాబాద్ మెడికల్ కళాశాల కు కూడా బాపూజీ పేరును పెడతామని



సీఎం ఈ సందర్భంగా ప్రకటించారు , అయితే కొండా లక్ష్మణ్ బాపూజీ ని ఉద్యమం సమయంలో కీలక ప్రాత్ర పోషించారని అన్నారు, కొందరు బాపూజీని తమ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని పై గా ఆయన మృతి చెందారని తెలిసి కూడా రాకుండా పోయారని సీఎం విమర్శించారు , ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మగ్గం పై నేతను ఏ విధంగా నేస్తారో చూసి కొద్ది సేపు మగ్గం పై కూర్చొని నేశారు,అనంతరం సీఎం ను నేత కార్మిక సంఘాల నాయకులు సన్మానించారు, ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తో పాటుగా పలువురు నేత కార్మిక సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు, కాగా కుల గణనను ఎంతో పవిత్రంగా నిర్వహించాం, బీసీల జీవితాల్లో గుణాత్మక మార్పునకు ఇది నాంది ,బీసీ కుల గణనన తప్పు అనే వాళ్లు ఎక్కడ తప్పో చెప్పమంటే నోరు విప్పడం లేదు,కుల గణనను తప్పు పట్టడమంటే 42 శాతం రిజర్వేషన్లను అడ్డుకోవడమే,బీసీలు ఐక్యమై హక్కులు కాపాడుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా నేత కార్మికులతో అన్నారు,

# మూడు నెలల్లో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులు ప్రభుత్వం మొదలు పెట్టాలి

కానీ 40 ఎకరాల ప్రభుత్వ భూమిని తక్కువ ధరకే ప్రైవేటు కంపెనీకి ధారాదత్తం చేయొస్తధా. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పై నిర్వహించిన జాయింట్ ఇన్స్పెక్షన్ కమిటీ నివేదిక ప్రకారం కేటాయించిన భూమి ఇరిగేషన్ శాఖ పరిధిలోని. ఆ ప్రాంత ముంపుకు గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉందనీ ఇరిగేషన్ అధికారులు నివేదికలో పొందుపర్చారు. ఫ్యాక్టరీ నిర్మాణ అనుమతులు ఒక సర్వే నెంబర్ లో చూపి, నిర్మానం వేరే సర్వే నెంబర్లో చూయించారు. మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ప్రతిదీ రాజకీయం చేయడం సరికాదని, ఫ్యాక్టరీ నిర్మాణం కొరకు సీఎం రేవంత్ రెడ్డి, ఇన్చార్జ్ మంత్రి సీతక్క దగ్గర ధర్నా చేయాలని ఎద్దెవా చేశారు. నియోజకవర్గ ప్రజలు మాజీ మంత్రికి రిటైర్మెంట్ ప్రకటించి గత ఎన్నికల్లో ఓడించారని గుర్తు చేశారు. ఓటమి చెంది నెల రోజులు కాక ముందే అధికార పార్టీలో చేరింది అక్రమ ఆస్తులు కాపాడుకోవడానికి కాదా, నీ సొంత తమ్ముళ్లు చేసిన అక్రమాలు అంతాఇంతా కాదు, ఇరిగేషన్ నాళాలు పూడ్చి అనుమతులు లేకుండా లెఔట్ లు చేసి అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. రత్నాపూర్ కాండ్లిలో గ్రో-ఫాస్ట్ పేరిట మీ కుటుంబ సభ్యుడు ఇరిగేషన్ కెనాల్ ను పూర్తిగా ధ్వంసం చేసి, పూడ్చేసి అక్రమ లేఔట్ నిర్మించారు. మాడేగావ్ లో అక్రమంగా క్రషర్ మిషన్ నడిపించింది మీ కుటుంబ సభ్యులు మీ తమ్ముడే కదా. చిట్యాల్ గ్రామంలో మీ తమ్ముడు మురళీధర్ రెడ్డి ఏర్పాటు చేసిన AMR లేఔట్ కు దారి కోసం అసైండ్ భూమిలో ఉన్న నాళాపై అక్రమంగా బ్రిడ్జి నిర్మాణం చేసింది వాస్తవం కాదా.. ప్రభుత్వ భూమిలో నిర్మించిన డి- మార్ట్ పై కలెక్టర్ తో పాటు ఉన్నత అధికారులకు కంప్లయింట్ చేశాం. డి- మార్ట్ నిర్మాణం కోసం సోఫి నగర్ లో ఉన్న ఇండస్ట్రియల్ జోన్ ను మంజులాపూరు కు తరలించి రైతులను అరిగోస పెట్టింది మీరే కదా ఇంద్రకరణ్ రెడ్డి . గతంలో మీ హయాంలో జరిగిన డి1 పట్టాల పై, డి- మార్ట్ నిర్మాణాలపై ఎంక్వైరీ చేయిస్తున్నామని తెలిపారు. అధికార పార్టీలో ఉండి ఈ ఎంక్వైరీని అడ్డుకునే ప్రయత్నం చేస్తే రాబోయే మా ప్రభుత్వంలో తప్పక చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ నాయకులు రావుల రాంనాథ్, మెడిసెమ్మ రాజు, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, నాయకులు ముత్యం రెడ్డి , భూపాల్ రెడ్డి ,సాదం అరవింద్, భూపతి రెడ్డి, వొడిసేల అర్జున్, మండల పార్టీ అధ్యక్షులు మార గంగారెడ్డి, బర్కుంట నరేందర్, నర్సరెడ్డి, నాయకులు విజయ్, రాజేందర్, దత్తూరాం తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరిన పలువురు

**వెలుతురు, అబ్దుల్లా పూర్ మెట్, మార్చి 9:**
బిఎస్పీ పార్టీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,స్వేరోస్ మాజీ వైస్ చైర్మన్ , స్వేరో సర్కిల్ ఫౌండర్ కందికంటి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో బీఎస్పీ పార్టీ చెందిన పలువురు కార్యకర్తలు బీఆర్ ఎస్ పార్టీ అబ్దుల్లా పూర్ మెట్టు మండల అధ్యక్షుడు కొత్త కిషన్ సమక్షంలో ఆదివారం నాడు బీఆర్ఎస్పార్టీలోచేరారు,ఇబ్రహీంపట్నం నియోజక వర్గం అబ్దుల్లాపూర్ మెట్ మండలం లోని బండరావిరాల గ్రామానికి చెందిన పలువురు నాయకులు కందికంటి లక్ష్మణ్, యాదగిరి, కొమ్ము సుబ్బారావు, ఒంగూరి రవి, కుర్రి శ్రీరామ్, బంగారి కుమార్, ఏర్పుల నరేష్, ఒంగూరి రమేష్, రాజు, పృథ్వీ, శివ శంకర్, భరత్, బస్వరాజ్, మల్లేష్, శివ ప్రసాద్ , ఇతర నాయకులు బీఆర్ఎస్ పార్టీ లో చేరారు,ఈ సందర్భంగా బీఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచి రెడ్డి ప్రశాంత్



రెడ్డి (బంటి) కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు , ఈ సందర్భంగా మంచి రెడ్డి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో నూతన ఉత్సాహం తో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పూజారి చక్రవర్తి,గ్రామ అధ్యక్షులు గుండ్ల జంగయ్య ,మొలుగు దానేష్ ,కావడి దయాకర్ రెడ్డి ,అర్జున్ తదితరులు పాల్గొన్నారు,

## ఇన్సూరెన్స్ డబ్బుల కోసం వ్యాన్‌కు నిప్పుపెట్టిన ఓనర్.. సిరిసిల్ల జిల్లా టెక్స్‌టైల్ పార్కులో ఘటన

**సిరిసిల్ల రూరల్, మార్చి 9 వెలుతురు:**
ఇన్సూరెన్స్ డబ్బుల కోసం ఆశపడి ఓ వ్యక్తి తన వ్యాన్‌ను తగులబెట్టాడు. ప్రమాదవశాత్తూ జరిగిందని అందర్నీ నమ్మించి.. బీమా డబ్బులు కొట్టేయాలని అనుకున్నాడు. కానీ అనుమానం వచ్చి పోలీసులు దర్యాప్తు చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం టెక్స్‌టైల్ పార్కు గేటు సమీపంలో జరిగిన ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలను తంగళ్లపల్లి ఎస్సై రామ్మోహన్ వెల్లడించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం టెక్స్‌టైల్ పార్కు గేటు సమీపంలో ఈ నెల 8వ తేదీన రాత్రి ఐచర్ వ్యాన్ కాలిపోయింది. వ్యాన్‌లో మంటలు చెలరేగడంతో వ్యాన్ పూర్తిగా దగ్ధమైంది. దీనిపై టెక్స్‌టైల్ పార్క్ గ్రామ కారోబార్ గౌడ రాజమహేందర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. వ్యాన్ ఓనర్ నిమ్మల మహేశ్‌ను అదుపులోకి తీసుకుని విచారించారు. పోలీసుల విచారణలో ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. నిమ్మల మహేశ్ 9 నెలల క్రితం ఫైనాన్స్‌లో ఓ వ్యాన్‌ను కొనుగోలు చేశాడు. కానీ కొన్నప్పటి నుంచి వ్యాన్ తరచూ రిపేర్లకు వస్తుంది. అలాగే సరైన కిరాయిలు లేకపోవడంతో ఈఎంఐ డబ్బులు కట్టలేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. దీంతో ఆర్థిక కష్టాల నుంచి బయటపడేందుకు వ్యాన్‌ను ప్రమాదవశాత్తూ కాలిపోయిందని నమ్మిస్తే ఇన్సూరెన్స్ డబ్బులు వస్తాయని ఆశపడ్డాడు. అందుకే పథకం ప్రకారం.. నిన్న రాత్రి ఓ క్యాన్‌లో పెట్రోల్ తీసుకొచ్చి, తన వ్యాన్ క్యాబిన్‌లో పోసి నిప్పంటించాడు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యారని ఎస్సై రామ్మోహన్ వివరించారు.

## ప్రజల ఆరోగ్యం మా బాధ్యత

- కళ్లెం నవజీవన్ రెడ్డి



**వెలుతురు, హయత్ నగర్, మార్చి 9:**
హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఆధ్వర్యంలో సుప్రజా హాస్పిటల్ ఆదివారం హయత్ నగర్ వార్డు కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటును నిర్వహించారు,ఉచిత వైద్య శిబిరంలో ఉచిత డాక్టర్స్ కన్సల్టేషన్ , ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు (రక్తపోటు, మధుమేహం మొదలైన ఉచిత మందులు పంపిణీ చేశారు, ఉచిత డయాగ్నోస్టిక్ సేవలు, 2డీ ఈకో, ఈసీజీ , జీఆర్బీ పరీక్షలను నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ నవ జీవన్ రెడ్డి మాట్లాడుతూ హయత్ నగర్ డివిజన్ ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు మా బాధ్యత గా దాదాపు 200 మంది హయత్ నగర్ డివిజన్ ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవడం జరిగిందని, ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు సుప్రజా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు,

# గర్భధారణలో మధుమేహం నివారణపై జాతీయ కార్యాచరణకు పిలుపునిచ్చిన డాక్టర్ జితేంద్ర సింగ్

- జెస్టేషనల్ మధుమేహాన్ని జాతీయ బాధ్యతగా పరిగణించాలి: తక్షణ చర్యలకు మంత్రి పిలుపు
- యువశక్తి వృథా అయితే భారత భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది: మధుమేహ సంక్షోభంపై జితేంద్ర సింగ్ హెచ్చరిక
- మధుమేహం మహమ్మారిని ఎదుర్కోవడానికి ప్రభుత్వ, ప్రైవేట్ సమన్వయం కీలకం: మంత్రి



**వెలుతురు మార్చి 9, హైదరాబాద్:**
దేశంలో పెరుగుతున్న మధుమేహాన్ని నియంత్రించడానికి గర్భధారణలోనే నివారించడం చాలా ముఖ్యమని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ సహాయ మంత్రి(స్వతంత్ర హోదా), భూ విజ్ఞాన, పీఎంఓ సహాయ మంత్రి, అణుశక్తి విభాగం, అంతరిక్షం, సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పింఛన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. భారత్‌లో వేగంగా వ్యాప్తి చెందుతున్న మధుమేహ మహమ్మారిని అరికట్టడానికి ముందస్తు పరీక్షలు తక్షణ అవసరం అని పేర్కొన్నారు. డయాబెటిస్ ఇన్ ప్రెగ్నెన్సీ స్టడీ గ్రూప్ ఇండియా(డీఐపీఎస్ఐ) 19వ వార్షిక సదస్సులో ఆయన మాట్లాడుతూ.. గర్భధారణలో మధుమేహం కేవలం వైద్య సమస్య మాత్రమే కాదని, మాతాశిశు ఆరోగ్యంపై దీర్ఘకాలిక ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకుంటే ఇదొక జాతీయ బాధ్యతగా పరిగణించాలని చెప్పారు. "గర్భధారణలో జెస్టేషనల్ మధుమేహం తల్లిని మాత్రమే కాదు, పూర్తిగా ఒక తరం భవిష్యత్తును ప్రభావితం చేస్తుంది. గర్భధారణ సమయంలో మధుమేహాన్ని నివారించడం వల్ల ఈ మహమ్మారి వ్యాప్తిని నిరోధించవచ్చు. దీనిని ఎదుర్కోవడం సమష్టి జాతీయ ప్రయత్నంగా ఉండాలి" అని ప్రధానంగా పేర్కొన్నారు. మధుమేహం నివారణ చర్యలను ప్రధాన ఆరోగ్య కార్యక్రమాలలో ఏకీకృతం చేయాలని విధానకర్తలు, ఆరోగ్య సంరక్షణ నిపుణులను కోరారు. స్వయంగా మధుమేహ వైద్య నిపుణుడైన జితేంద్ర సింగ్ యువ భారతీయులలో డయాబెటిస్ ప్రాబల్యాన్ని వివరించారు. దీనిని నియంత్రించకపోతే దేశానికి స్వాతంత్ర్యం వచ్చి శతాబ్ది పూర్తయ్యే 2047 నాటికి దేశ శ్రామిక శక్తిపై తీవ్ర ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. భారత్ యువ దేశమని తాము మాట్లాడుతున్నామని, కానీ మధుమేహం, దానికి సంబంధించిన సమస్యలతో యువత శక్తి వృథా అయితే భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని అన్నారు. గర్భధారణలో మధుమేహం దేశంలో దాదాపు 15–20% మంది గర్భిణీ స్త్రీలను ప్రభావితం చేస్తోందని, ఇది ప్రపంచ సగటుల కంటే బాగా ఎక్కువ అని, దాని నివారణ ప్రజారోగ్య ప్రాధాన్యతల్లో కీలకంగా ఉంటుందని పేర్కొన్నారు. జీవనశైలిలో మార్పులు, పెరుగుతోన్న ఊబకాయం కారణంగా యువతలో టైప్ 2 మధుమేహం ప్రమాదకర స్థాయిలలో పెరుగుతోందని డాక్టర్ జితేంద్ర సింగ్ అభిప్రాయపడ్డారు. తక్షణ చర్యలు లేకుంటే హృదయ సంబంధ వ్యాధులు, మూత్రపిండాల వైఫల్యం, నాడీ సంబంధిత రుగ్మతలతో సహా మధుమేహ సంబంధిత సమస్యల విస్ఫోటనాన్ని దేశం చూడొచ్చని హెచ్చరించారు. 'ఇది కేవలం ఆరోగ్యపరమైన సవాలు మాత్రమే కాదు. ఇది ఒక సామాజిక–ఆర్థిక సమస్య. పనిచేసే వయస్సులో ఉన్న మన శ్రామిక జనాభాలో ఎక్కువ భాగం మధుమేహంతో పోరాడుతుంటే జాతీయ స్థాయిలో ఉత్పాదకత ప్రభావితం అవుతుంది. మన ఆరోగ్య సంరక్షణ వ్యవస్థపై భారం పడుతుంది" అని ఆయన వ్యాఖ్యానించారు. అవగాహనను పెంచే కార్యక్రమాలు, జీవనశైలి మార్చే పనులు, ముందస్తు నిర్ధారణ పరీక్షల వంటి తక్షణ చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. 1980వ దశకంలో మధుమేహం కోసం 'స్పాట్ టెస్ట్'ను ప్రవేశపెట్టడంలో డీఐపీఎస్ఐ వ్యవస్థాపకులు డాక్టర్ వి.శేషయ్య చేసిన మార్గదర్శక కృషిని మంత్రి ప్రశంసించారు. ఈ పద్ధతిపై మొదట్లో సందేహాలు నెలకొన్నప్పటికీ ఇప్పుడు విస్తృతంగా ఆమోదం పొందింది. ప్రభుత్వ ఆస్పత్రులు, ఓపీడీల్లో సరళీకృత నిర్ధారణ పరీక్షల ప్రక్రియను అమలు చేయాలని, దీనిలో వాలంటీర్లు ప్రాథమిక బీఎంఐ, గ్లూకోజ్ స్థాయిలను కొలిచి ముందుగానే మధుమేహాన్ని గుర్తించాలని ఆయన సూచించారు. నానాటికీ అభివృద్ధి చెందుతోన్న ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ గురించి మాట్లాడుతూ ప్రభుత్వ–ప్రైవేట్ సహకారం మరింత పెరగాలని కోరారు. భారత్ ఇటీవల అంతరిక్షం, అణు ఇంధనం, బయోటెక్నాలజీలో విజయవంతంగా సాధించిన పురోగతిని దీనికి ఉదాహరణలుగా చెప్పారు. " ప్రపంచంలో ఏ ప్రభుత్వమూ ఒంటరిగా అన్నీ చేయలేదు. ఆరోగ్య సంరక్షణ విషయంలో ప్రభావవంతంగా పనిచేసే పరిష్కారాలకు కావాలనుకుంటే ప్రైవేటు రంగాన్ని కీలకమైన భాగస్వామిగా ఆ పనిలో నిమగ్నం చేయాలి" అని చెప్పుకొచ్చారు. కోవిడ్ –19 వ్యాక్సిన్‌ను భారత్ విజయంవంతంగా అభివృద్ధి చేయటం, మొట్టమొదటి స్వదేశీ యాంటీబయోటిక్, హీమోఫీలియా విషయంలో జన్యు చికిత్స ట్రయల్స్‌ను మధుమేహంపై పరిశోధన, చికిత్సకు నమూనాలుగా వర్తింపచేయడం గురించి మాట్లాడారు. ప్రభుత్వ– ప్రైవేటు సమన్వయం భారత శాస్త్రీయ ముఖచిత్రాన్ని మార్చేసిందని, అదే నమూనాను ఇప్పుడు ఆరోగ్య సంరక్షణ, మధుమేహం నివారణకు వర్తింపజేయాలని అన్నారు. భారత్‌లో పెరుగుతోన్న బాల్య స్థూలకాయం సమస్యను గుర్తిస్తున్నట్లు డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. ఇది ఇప్పుడు ప్రపంచంలో మూడో స్థానంలో ఉంది. ఇది టైప్ 2 మధుమేహం ప్రారంభానికి ఆజ్యం పోస్తోందని హెచ్చరించారు. భవిష్యత్ తరాల్లో మధుమేహం సంబంధిత సమస్యలను నివారించటానికి జీవనశైలి మార్పులపై అవగాహన కార్యక్రమాలను ముమ్మరం చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా కాబోయే తల్లులలో ప్రత్యేకంగా అవగాహన తీసుకురావాలని కోరారు. మధుమేహం నివారణకు ప్రభుత్వం నిబద్ధతతో ఉన్నట్లు ప్రసంగం ముగింపులో డాక్టర్ జితేంద్ర సింగ్ పునరుద్ఘాటించారు. మహమ్మారిని ఎదుర్కోవడంలో వైద్య సమాజం చురుకైన చర్యలు తీసుకోవాలని కోరారు. దేశ భవిష్యత్తును కాపాడుకోవడానికి ఏకైక మార్గం మన తదుపరి తరంపై నివారించదగిన వ్యాధుల భారం పడకుండా చూడటమేనని అన్నారు. చర్యలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని, మధుమేహంపై సమష్టి పోరాటంలో భాగస్వాములు కావాలని ఆరోగ్య నిపుణులు, పరిశోధకులు, విధాన నిర్ణేతలకు పిలుపునిచ్చారు.

## మధు యాష్కీ గౌడ్ ను కలిసిన తమిళనాడు ఎమ్మెల్యే అమ్రిత్ రాజ్



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 9:**
తమిళనాడు రాష్ట్ర తుత్తుకూడి జిల్లా డీసీసీ అధ్యక్షులు, శ్రీ వైకుంఠం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఊర్వశి అమ్రిత్ రాజ్ ఆదివారం నాడు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ ఛైర్మన్ మధు యాష్కీ గౌడ్ ను ఆయన నివాస%శీ% లో కలిశారు, ఈ సందర్భంగా వారు ఆయా రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి ఇతర అంశాలపై చర్చించారు, అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు, అలాగే తమిళనాడు లో కూడా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేయాలని అలాగే పార్టీ అధికారంలోకి రావడానికి అవసరమైన అన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన కు మధు యాష్కీ గౌడ్ సూచించారు .

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకులాలకు 11 వేల కోట్లుమంజరు

- ఉత్తర్వులు పై మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం



( రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 9:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ లకు 11 వేల కోట్లు మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకోవడం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి దశలో 55 నియోజకవర్గాల్లో ఒక్క యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కి 200 కోట్లు చొప్పున నిధులు కేటాయించినట్లు వెల్లడించారు. ఇందులో తన నియోజకవర్గం హుస్నాబాద్ లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ కి కూడా 200 కోట్లు కేటాయించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క లకు ధన్యవాదాలు తెలిపారు.యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ లు కార్పొరేట్ స్కూల్ లకి ధీటుగా విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో విద్యా ప్రమాణాలు అందించడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు,క్రీడలు , సాంకేతికత విద్యా ,కంప్యూటర్ ,సైన్స్ అండ్ టెక్నాలజీ తదితర శిక్షణ కోర్సులను ఈ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ ద్వారా అందించనున్నారు.

## బదిలీపై వెళ్తున్న జిల్లా ఎస్పీ గౌస్ ఆలం గారిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసిన ఎమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్ వెలుతురు మార్చి 09:**
ఆదివారం ఆదిలాబాద్ లోని క్యాంప్ కార్యాలయంలో ఎస్పీని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఎస్పీగా జిల్లాలో ఆయన అందించిన సేవలను కొనియాడారు. గౌస్ ఆలం కరీంనగర్ సీపీగా పదోన్నతి పొందడం పట్ల అభినందనలు తెలిపారు. ఆయన వెంట బీజేపి నాయకులు, మాజీ కౌన్సిలర్లు తదితరులున్నారు.

## తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం రంగారెడ్డి జిల్లా రెండవ మహాసభను విజయవంతం చేయండి.

- జిల్లా అధ్యక్షుడు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, కార్యదర్శి ప్రవీణ్ కుమార్.

**రంగారెడ్డి జిల్లా వెలుతురు మార్చి 09:**



టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా రెండవ మహాసభను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, కార్యదర్శి ప్రవీణ్ కుమార్ లు పిలుపునిచ్చారు. ఈ నెల 11 మంగళవారం నాడు శంకర్ పల్లి మండల పరిధిలోని పొద్దటూరు శివారులోని ప్రగతి రిసార్ట్స్ లో నిర్వహిస్తున్న జిల్లా రెండవ మహాసభకు మీడియా అకాడమీ చైర్మన్, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడు కె శ్రీనివాస్ రెడ్డి, మాజీ చైర్మన్ దేవులపల్లి అమర్, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ కార్యదర్శి నరేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు మాజీద్ , సత్యనారాయణ, నగునూరి శేఖర్, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు విరాహత్ అలీ కార్యదర్శి రాం నారాయణ లతో పాటు పలువురు జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని వారు తెలిపారు. జిల్లాలోని జర్నలిస్టులు అందరూ మహాసభకు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఇటీవల నిర్వహించిన సభ్యత్వ నమోదుకు విశేష స్పందన వచ్చిందని పేర్కొన్నారు. జిల్లాలో 25 సంవత్సరాలకు పైగా విశేష సేవలందిస్తున్న సీనియర్ జర్నలిస్టులకు ఈ మహాసభల సందర్భంగా సన్మానిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి జర్నలిస్టులు హాజరు కావాలని వారు కోరారు.

## మహిళలు అన్ని రంగాల్లో మరింత రాణించాలి

- రాష్ట్ర శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి



**వెలుతురు, సిటీ కల్చరల్ 09, మార్చి :**
ప్రపంచంలో మహిళలు అన్ని రంగా ల్లో రాణించి మరింత ఆర్థిక అభివృ ద్ధి సాధించాలని తెలంగాణ రాష్ట్ర శాసన మండలి ప్రతిపక్ష నేత సిరి కొండ మధుసూదనాచారి పేర్కొన్నా రు. డాక్టర్ కొండూరు హరినారాయ ణ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో శనివారం హైదరాబాద్ పొట్టి శ్రీరాములు యూనివర్సిటీలోని ఎన్.టి.ఆర్. ఆడిటోరియం నందు అంత ర్జాతీయ మహిళా దినోత్సవం సంద ర్భంగా "మహిళా స్ఫూర్తి అవార్డు" ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మహిళల్ని అందరూ గౌరవిం చుకోవాలని కోరారు. మాజీ మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాలచారి మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో స్త్రీ ల పాత్ర పెరుగుతూ వచ్చి, ఈనాడు అన్నీ రంగాల్లో ప్రముఖ పాత్ర పోషి స్తున్నారని తెలిపారు.



అనంతరం ఆదర్శ మహిళా పురస్కార గ్రహీత లు డాక్టర్ రాధ కుసుమ, తాళ్లూరి మయూరి, కొత్తూరు శ్రీదేవి, డాక్టర్ పి. విజయలక్ష్మి పండిట్, వీణా సిం గ్, పాల జ్యోత్స, ఇందునయనలను ఘనంగా అవార్డుతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళ పత్రిక సంపా దకులు మహ్మద్ రఫీ, వ్యాఖ్యాత మోహన్ గాంధీ, సరస్వతీ ఉపాస కులు దైవజ్ఞ శర్మ, రిటైర్డ్ జడ్జి చంద్ర య్య, రిటైర్డ్ జడ్జి నారాయణ, ని ర్వాహకులు కొండూరు హరినారా యణ రెడ్డి, కె.మురళీమోహన్ రా జు, భోగరాజు తదితరులు పాల్గొ న్నారు.

## 'హయత్ నగర్ నారాయణ స్కూల్ లో ఘనంగా ప్రపంచ మహిళా దినోత్సవం



**హయత్ నగర్ వెలుతురు మార్చి 09:**
నారాయణ స్కూలు హయత్ నగర్ స్కూల్ లో మహిళల ఉపాధ్యాయినులు ఉండగా వారికి అరుదైన గౌరవం లభించింది వారికి కేక్ కట్ చేసి అందరూ కలిసి సహపంక్తి భోజనం చేసి సంతోషాన్ని వ్యక్తం చేశారు కార్యక్రమాన్ని జి యం గోపాలరెడ్డి, ఏ జి యం రవీంద్రబాబు ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ లావణ్య రెడ్డి ఏ ఓ అనంత చంద్రశేఖర్ గౌడ్ నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ."'యత్ర నార్యంతు పూజ్యంతే రమంతే తత్ర దేవతా" – స్త్రీ ఎక్కడ గౌరవించబడుతుందో అక్కడ దేవతలు ఉంటారు. స్త్రీ లేకపోతే జననం లేదు. స్త్రీ లేకపోతే గమనం లేదు. స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు. స్త్రీలేకపోతే అసలు సృష్టే లేదు".. తల్లిగా లాలిస్తుంది, చెల్లిగా తోడుంటుంది... భార్యగా బాగోగులు చూస్తూ.. అన్ని తానై పనిచేస్తుంది.. మహిళ! అంతటి గొప్ప మానవమూర్తికి మనసారా ధన్యవాదాలు చెప్పుకునే సమయం ఇదే. అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యంలో 'ఆమె'కు శుభాకాంక్షలు తెలపండి. వీలైతే.. ఓ చక్కని బహుమతితో ఆమెను సంతోషపెట్టండి. మనసును హత్తుకొనే ఈ చక్కని సందేశాలతో మహిళామణులకు జైజైలు పలకండి. అని తెలుపుతూ ఒక్క మహిళదినోత్సవం రోజు కాకుండా రోజు వారిని గౌరవించాలని తెలుపుతూ అందరికీ అంతర్జాతయ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమం లో ఉపాధ్యాయి ని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు అన్యాయం చేసింది.

\- జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు మార్చి 09:**
పదేపదే సామాజిక న్యాయం అని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో బీసీలకు తీరని అన్యాయం చేసిందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు జనాభా దామాషా ప్రకారం రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని మంత్రిమండలి తీర్మానం చేసి 24 గంటలు గడవక ముందే మాట మార్చారని ఆయన కాంగ్రెస్ పార్టీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ బీసీ విద్యార్థి సంఘం నాయకులు రవీందర్ పాల్గొన్నారు.

## హయత్ నగర్ నారాయణ స్కూల్ లో లైవ్ ఎల్ ఇ డి కాన్ఫరెన్సు కార్యక్రమం

**హయత్నగర్ వెలుతురు మార్చి 09:**
హయత్నగర్ డివిజన్ సూర్యనగర్ కాలనీలోని నారాయణ స్కూల్లో శనివారము ప్రీ-ప్రైమరీ చిన్నారులకు స్టూడెంట్ లైవ్ కాన్ఫిరెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ మాట్లాడుతూ విద్యార్థులకు సృజనాత్మకతను వెలికి తీయవచ్చని, విద్యార్థులు చిన్న వయస్సులోనే ఇటువంటి కార్యక్రమాల్లో భాగస్వాములై కొత్త కొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ లావణ్య, జీ.ఎం గోపాల్ రెడ్డి, ఏ.బి.ఎం రవీంద్రబాబు, ఇంచార్జ్ చంద్రశేఖర్, ప్రీ.ప్రైమరి కో ఆర్డినేటర్ ప్రియాంక్ వైన్. ప్రిన్సిపాల్ లావణ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## సంపాదకీయం..

# మహిళలకు అగ్రాసనంతోనే అభివృద్ధి !

ఏటా ప్రపంచ మహిళా మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నా..భారత్‌లో మాత్రం ఇంకా మహిళా సాధికారత రావడం లేదు. మహిళను విలాసవస్తువుగానే చూస్తున్నారు. అనేకానేక అవరోధాల మధ్య కూడా తమతమ రంగాలలో శక్తిమంతమైన మహిళగా ఆమె నిరూపించుకుంటూనే ఉంది. వ్యక్తిత్వ హననం జరుగుతున్నా..సమాజంలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకుంటూనే ఉంది. మహిళాభ్యుదయమే దేశాభ్యుదయం అని మనమంతా కీర్తిస్తూ వారిని మభ్య పెడుతున్నామని గుర్తించాలి. మహిళా సమానత్వ మే సమాజానికి హితం చెబుతున్న పాలకులు సమాన గౌరవం ఇచ్చి చట్టసభల్లో ప్రవేశించేలా చేయడంలో మాత్రం విఫలం అవుతున్నారు. మహిళల్లో స్ఫూర్తిని నింపడమే గాకుండా, వారిలో ఆత్మస్థయిర్యాన్ని నింపి వారిని మనతో సమానంగా ముందుకు తీసుకుని వెళ్లడంలో పురుష సమాజం విఫలమయ్యిందన డంలో సదేహం లేదు. ఇక దీనిని సవాల్‌గా తీసుకుని మహిళలే తమ హక్కుల కోసం పోరాడాలని గుర్తుంచుకోవాలి. మహిళల రక్షణకు మరిన్ని కఠిన చట్టాలు తీసుకుని వస్తే తప్ప వారికి రక్షణ కల్పించలేం. హత్యలు, అత్యాచారాలు నిరోధానికి పాలకులు కఠినంగా వ్యవహరించడం లేదు.మహిళలను గౌరవించే మనదేశంలో మహిళల కోసం ఏం చేశారంటూ ఏమీ లేదు.ఓ గిరిజన మహిళను రాష్ట్రపతిగా చేయడం మాత్రం అభినందించాల్సిందే. ఘనత వహించిన మోడీకి ఇవన్నీ తెలియనివి కాదు. మహిళా బిల్లును ఆమోదించినా..అది అందని ద్రాక్షగా మిగిలింది. జనాభా లెక్కల సేకరణ తరవాత డీ లిమిటేషన్‌తో దానికి లంకె పెట్టారు. దీంతో మరో రెండుమూడేళ్లు వేచిచూడక తప్పదు. ప్రధానంగా మహిళలకు ఉద్యోగ,ఉపాధి హామీల్లో పెద్దపీట వేయాలి. అలాగే వారికి ఉచిత విద్యను అందచేయాలి. ఉన్నత చదువులకు వెళ్లే వారికి వడ్డీరహిత రుణాలు అందించాలి. మహిళా సదస్సులు నిర్వహిస్తూ....మహిళల గురించి గొప్పగా చెప్పుకుంటున్నా వారి అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు ముందుకు సాగడం లేదు. బేటీపడావో..బేటీ బచావో నినాదంగా మారింది. ఆడపిల్లల చదువులకు, క్రీడలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఏవీ అమలు కావడం లేదు.ఆడపిల్లల చదువులకు ప్రత్యేక రుణాలు, వడ్డీలేని పథకాలు అమలుచేసివుంటే బాగుండేది. ఉద్యోగాలు లేవు. చదువుకునే మహిళలకు కకనీసం ఫ్రీ చదువులు లేవు. విద్యా రుణాలు తీసుకుంటే కనీసం వడ్డీ మాఫీ గురించి కూడా ఆలోచన చేయడం లేదు. అలాచేసివుంటే బేటీపడావో..బేటీ బచావోకు అర్థం ఉండేది. ఆర్థిక మంత్రిగా ఓ మహిళ ఉన్నా మహిళలకు ప్రత్యేకంగా ఒనగూరుతున్న ప్రయోజనం లేదు. తక్షణం మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించడంలో అధికార విపక్ష సభ్యులు ఉమ్మడిగా విఫలం అయ్యారు. బిల్లును పాస్ చేసినా అమలు కాకుండా అటకెక్కించారు. ఈ బిల్లుతో రాజకీయ లబ్ది పొందానలన్న బిజెపి ఎత్తుగడ మాత్రం ఫలించింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు ఇలా ఏటేటా జరుపుకుంటున్నా...మన నేతల్లో మార్పు రావడం లేదు. చట్టసభల్లో వారికి రావాల్సిన వాటాను కావాలనే ఇంతకాలం అడ్డుకున్నారు. సమాజంలో మహిళలకు ఉన్న అత్యుతన్నస్థాయి గౌరవాన్ని మనమే దిగజార్చుకుంటున్నా పెద్దగా భయపడడం లేదు. చట్టసభల్లో కనీసం వారి అభిప్రాయా లకు విలువను ఇచ్చినట్లుగా ఉంటే బాగుండేది. కానీ అలా జరగడంలేదు. కేవలం వారికి శుభాకాంక్షలు చెప్పడంతో బడానేతలు తప్పించుకుంటున్నారు. తమ ధర్మాన్ని విస్మరించారు. సమాజం కూడా వారిని ఇంకా విలాసవస్తువుగానే చూస్తున్నది.. అమ్మాయి కనిపిస్తే అత్యాచారం చేయడమే లక్ష్యంగా మృగాళ్లు చెలరేగి పోతున్నారు. వారి గౌరవానికి భంగం కలిగించే అంశాలపై యుద్ధం చేయాలి. పురుషాహంకార సమాజాన్ని నిలదీయాలి. నిగ్గదీయాలి. తమ హక్కులను సాధించే వరకు పోరాటాన్ని కొనసాగించాలి. భారత రాజకీయాల్లో మహిళలు కీలక భూమిక పోషిస్తున్నా తగినంతగా ప్రోత్సాహం మాత్రం దక్కడం లేదు. అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలను ఎందుకనో రాజకీయంగా ముందుకు సాకుండా అణగ దొక్కుతున్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కారణంగా ఎందరో మహిళలు తమ సత్తా చాటుతున్నారు. అసెంబ్లీ,పార్లమెంటుల్లో మాత్రం రిజర్వేషన్ల దక్కితేనే మరింతగా రాణిస్తారు. వారిని అణచి వేయడం వల్ల 50శాతం జనాభా ఆకాంక్షలను కాలరాస్తున్న వారం అవుతున్నాం. మహిళా సాధికారతతో ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా పాలన సాగాలి. అన్నిరంగాల్లో మహిళలకు సముచిత భాగస్వామ్యం కల్పించి నప్పుడే సామాజిక ప్రగతి సాధ్యపడుతుంది. అలాగే చదువుకునే అమ్మాయిలకు ఉచిత విద్యా రుణాలు అందాలి. అలాగే వారి ఉన్నత విద్యకు ప్రభుత్వాలు చేయూత నివ్వాలి. బేటీపడావో . . బేటీ బచావో నినాదం కార్యరూపం దాల్చాలి. మహిళలను విలాసవస్తువుగా చూసే సంస్కృతిపై కఠినంగా వ్యవహరించాలి. అత్యాచారాలు, వేధింపులపై కఠినంగా వ్యవహరించేలా చట్టాలు రావాలి. ప్రజాస్వామ్యంలో కేవలం అధికార పక్షమే కాదు ప్రతిపక్షాలకూ, ప్రజలందరికీ పాత్ర ఉంటుంది. ఇది గమనించి అందరూ ముందుకు సాగాలి. మహిళల గొప్పతనాన్ని భారతీయ మహిళల ఆదర్శాలను ప్రముఖంగా ప్రస్తావించిన మన సంస్కృతిని ముందుకు తీసుకుని వెళ్లే క్రమంలో సమాజం వారిపట్ల గౌరవభావంతో సాగాలి. విద్యా,క్రీడా, సాంస్కృతిక రంగాల్లో వారిని ముందుకు నడిపించేలా నిర్ణయాలు తీసుకుని ముందుకు సాగాలి. అప్పుడే మనం ఆశించిన మహిళాభ్యుదయం సాకారం అవుతుంది. అలాగే మహిళల పట్ల అకృత్యాలకు పాల్పడే మృగాళ్లను కఠినంగా శిక్షించాలి. అవసరమైతే ఉరిశిక్షలకు కూడా వెనకాడరాదు. వరకట్న వేధింపులు వంటివి లేకుండా చూడాలి. పనిప్రదేశాల్లో రోణ కల్పించాలి. ఇవన్నీ కూడా అమలుకు కఠిన చట్టాలే శరణ్యం.

# దోమల బెడద - పాలకుల అసమర్థ చర్యల వల్ల వైఫల్యం!

దేశంలో దోమకాటు ప్రతి ఏటా మరణాలూ పెరుగుతున్నాయి అనేది నగ్న సత్యం ఇక 2016-23 మధ్య ఏటా లక్ష మందికి పైగా దోమకాటు కారక వ్యాధుల బారిన పడ్డారు. వారిలో మలేరియా, డెంగీ వంటి వ్యాధులతో ఆసుపత్రుల పాలైనవారే ఎక్కువ. జూన్-సెప్టెంబరు మధ్యకాలంలో ఆస్పత్రులు ఎక్కువగా జ్వర పీడితులతో కిక్కిరిసి పోతున్నారు. వారిలో చాలామంది పేదలు, మధ్యతరగతి ప్రజలే కావడంతో వ్యాధి నిర్ధారణ పరీక్షలు, చికిత్సలకు అప్పులు చేయాల్సి వస్తోంది.దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల్లో డెంగీ అత్యంత ప్రమాదకరమైనది. ప్రపంచ వ్యాప్తంగా ఏటా పది కోట్ల మందికి పైగా డెంగీ బాధితులు నమోదవుతున్నారని సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఈ కేసులు అత్యంత వేగంగా విస్తరిస్తున్న దేశాల్లో భారత్ ముందుండటం ఆందోళన కలిగి స్తోంది. పారిశుద్ధ్య చర్యల్లో అలవిమాలిన నిర్లక్ష్యానికి తోడు భూతాపం పెరగడమూ ఇందుకు కారణమవుతోందని ప్రపంచ ఆరోగ్య సంస్థ లోగడ హెచ్చరించింది. బాధి తులకు సకాలంలో సరైన వైద్యం అందితే డెంగీ మరణాలు బాగా తగ్గుముఖం పడతాయి. వ్యాధి నిర్ధారణ, చికిత్స ఆలస్య మయ్యే కొద్దీ డెంగీ ప్రమాద తీవ్రత పెరు గుతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తు న్నారు. జాతీయ ఆరోగ్య పథకం గణాంకాల ప్రకారం, 2019లో దేశంలో 1.6లక్షల మంది డెంగీ బారిన పడ్డారు. వారిలో 160మంది మృతిచెందారు. 2021లో 1.93లక్షల బాధితుల్లో 346 మంది, 2022లో 2.33 లక్షల కేసుల్లో 303, 2023లో 2.9 లక్షల కేసుల్లో 484 మంది ప్రాణాలు కోల్పోయారు. అధికారిక లెక్కల్లోకి ఎక్కని బాధితుల సంఖ్య ఇంకా ఎక్కువగానే ఉండొచ్చు. గత ఏడాదిలో ఫిబ్రవరి నాటికే సుమారు 20వేల మంది డెంగీ బారిన పడ్డారు. వారిలో 16 మంది మృతిచెందారు. ఏటా డెంగీ బారిన పడుతున్నవారిలో తెలంగాణలో 2024 అక్టోబర్ చివరి నాటికి 9,761 మంది మహమ్మారి బారినపడినట్టు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి, వైద్య ఆరోగ్యశాఖ గణాంకాల ప్రకారం, డెంగీ తరవాత అత్యధి కంగా ప్రజలను పట్టిపీడిస్తున్న దోమ కారక వ్యాధి- మలేరియా, అందులోనూ ఇటువంటి వ్యాధులు ఎక్కువగా మహారాష్ట్రలోనే ప్రబలుతున్నాయి. నిరుడు అక్కడ సుమారు 37,000 మంది దోమ కారక జ్వరాలతో సతమతమయ్యారు. భారతదేశంలో దోమల బెడదకు ప్రధాన కారణం-పారిశుద్ధ్యలేమి. ఇప్పటికీ మురుగునీటి పారుదల వ్యవస్థలు లేని పల్లెలు, పట్టణాలు మన దేశంలో కోకొల్లలు! మురుగు కాలు వలు నిర్మించినా, వాటిని సరిగ్గా నిర్వహించడంలేదు. చెత్త పేరుకుపోవడంతో మురుగునీరు ఎక్కడికక్కడ నిలిచిపోయి దోమల సంతతి పెరుగుతోంది. ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండే చోట్లా వాటి సమస్య తీవ్రంగా ఉంటోంది. మురుగునీటి పారుదల వ్యవస్థలను పటిష్టం చేయడంతో పాటు పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవడం ముఖ్యం. అప్పుడే దోమల సంతతిని నియంత్రిం చవచ్చని వైద్య నిపుణులు సూచిస్తు న్నారు. ఇక హైదరాబాద్ నగరం, అతి పెద్ద మహానగరాలలో ఒకటి. ఐటీ హబ్, మల్టీనేషనల్ కంపెనీలు, పాతబస్తీ సాంప్రదాయాలు, చారిత్రక కట్టడాలు కలగలసిన ఈ నగరం అభివృద్ధిలో ముందంజలో ఉంది. కానీ, నగర వృద్ధితో పాటు కాలుష్యం, పారిశుధ్యం సమస్యలు, మరియు దోమల బెడద కూడా పెరుగుతున్నాయి. హైదరాబాద్‌లో మురుగు కాలువలు, నిల్వ నీరు, చెత్తా చెదారం సమస్యలు అధికంగా ఉండటంతో దోమల పెరుగుదల నియంత్రణలో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి.దోమలు ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టేస్తున్నాయి. ప్రత్యేకంగా, డెంగ్యూ, మలేరియా, చికుంగున్యా వంటి వ్యాధులు వేగంగా వ్యాపిస్తున్నాయి. ప్రభుత్వ ఆరోగ్య శాఖలు, మునిసిపల్ కార్పొరేషన్ మరియు వ్యక్తిగత స్థాయిలో తీసుకుంటున్న చర్యలు చాలావరకు తగిన ఫలితాలను ఇవ్వడంలో విఫలమవుతున్నాయి. ఇకదహైదరాబాద్ మహానగరం అభివృద్ధిలో ముందంజలో ఉన్నప్పటికీ, ప్రాథమిక సౌకర్యాల పరంగా కొన్ని సమస్యలు ఇక్కడ నివాసముంటున్న ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. వీటిలో ముఖ్యమైన సమస్య 'దోమల బెడద'. ప్రజలు ఆరోగ్యపరమైన సమస్యలను ఎదుర్కొంటున్నా, అధికారులు సరైన చర్యలు తీసుకోవడం లేదు. ప్రభుత్వ విధానాల వైఫల్యం, ప్రజల అవగాహన లోపం, మురుగు నీటి సమస్యలు ఇవన్నీ కలిసివచ్చి దోమల సమస్యను మరింత తీవ్రతరం చేస్తున్నాయి.

### దోమల పెరుగుదల - ప్రధాన కారణాలు

హైదరాబాద్ మహానగరంలో దోమల పెరుగుదలకు పలు కారణాలు ఉన్నాయి. వీటిని విభజించి పరిశీలిస్తే సమస్య ఎంత ప్రబలంగా ఉందో అర్థమవుతుంది.

### నీటి నిల్వలు -దోమల అభివృద్ధికి కారణం

దోమలు ఎక్కువగా నిలిచిపోయిన నీటిలో పెరుగుతాయి. హైదరాబాద్‌లో అనేక కాలువలు, చెరువులు, డ్రైనేజీలు సరైన నిర్వహణ లేకపోవడం వల్ల నీరు నిల్వ ఉండిపోతుంది. ముఖ్యంగా వర్షాకాలంలో ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంటుంది.మురుగు కాలువల నిర్వహణ లేకపోవడంరోడ్ల పక్కన నీరు నిల్వ ఉండటం,పెండింగ్ ప్రాజెక్టుల కారణంగా నిర్మాణ పనులు మధ్యలో నిలిచిపోవడంఇవి దోమల సంచారాన్ని పెంచే ప్రధాన కారణాలు.

### మురుగు నీటి సమస్య

హైదరాబాద్ నగరంలో అనేక ప్రాంతాల్లో మురుగు నీరు సరిగ్గా పారకుండా నిల్వ ఉండిపోతుంది. GHMC (Greater Hyderabad Municipal Corporation) మురుగు కాలువలను తరచుగా శుభ్రం చేయకపోవడం వల్ల అవి దోమల కోసం ఆశ్రయంగా మారుతున్నాయి. ముఖ్యంగా పాతబస్తీ, ఎస్సార్ నగర్, అల్వాల్, చింతల్, జియాగూడ. అంబర్పేట్. హిమాయత్ నగర్. అశోక్ నగర్. మూసి పరివాహ ప్రాంతం తో పాటు. బండ్లగూడ, యూసుఫ్ గూడ తదితర ప్రాంతాల్లో ఈ సమస్య అధికంగా కనిపిస్తోంది.

### పట్టణ ప్రణాళిక లోపం

హైదరాబాద్‌లో నిర్మాణ పనులు నిరంతరం జరుగుతూనే ఉన్నాయి. అయితే, ఈ పనుల్లో పట్టణ ప్రణాళిక లోపిస్తున్న కారణంగా అనేక ప్రాంతాల్లో నీటినిల్వలుఏర్పడుతున్నాయి.నిర్మాణాల్లో వాడిన సిమెంట్ కప్పులు, గొట్టాలు నీటిని నిల్వచేస్తాయి

### చెత్తను సరిగ్గా తొలగించకపోవడం

ఓపెన్ డ్రైనేజీల సమస్య దీని వల్ల దోమల జననం మరింత పెరుగుతుంది. చెత్త నిర్వాహణ సమస్య హైదరాబాద్‌లో చెత్త నిర్వహణను GHMC చూసుకుంటున్నప్పటికీ, మరిన్ని సమర్థవంతమైన చర్యలు అవసరం. చెత్త డంపింగ్ యార్డులు సరిగ్గా నిర్వహించకపోవడం.కాలనీల్లో పారిశుద్ధ్య సిబ్బంది సమర్థంగా పని చేయకపోవడందీని కారణంగా, దోమల జననం పెరుగుతూ ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు.

### దోమల బెడద వల్ల ప్రజలకు కలిగే నష్టాలు

దోమలు చిన్న పురుగులు అయినప్పటికీ, ఇవి మానవ ఆరోగ్యానికి భారీ సమస్యలను తీసుకువస్తాయి. ముఖ్యంగా డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా లాంటి వ్యాధులను వ్యాప్తి చేస్తాయి.

### ఆరోగ్య సమస్యలు

**డెంగ్యూ:** ఇది అత్యంత ప్రమాదకరమైన వైరల్ జ్వరంగా మారింది. డెంగ్యూ బాధితుల సంఖ్య హైదరాబాద్‌లో ప్రతి ఏటా పెరుగుతోంది. మలేరియా మశూచి దోమల ద్వారా వ్యాపిస్తుంది. ఈ వ్యాధి ప్రాణాంతకమవ్వొచ్చు.

**చికున్‌గున్యా:** ఇది జాయింట్ పెయిన్, మాసిల్ స్వెల్లింగ్ కలిగించే వ్యాధి. దీని ప్రభావం ఎక్కువ కాలం ఉంటుంది.

**ఫిలేరియాసిస్:** దోమల వల్ల వ్యాపించే మరో ప్రమాదకరమైన వ్యాధి.

### ఆస్పత్రులపై ఒత్తిడి

ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రైవేట్ హాస్పిటళ్లు ప్రతి సంవత్సరం డెంగ్యూ, మలేరియా కేసులతో నిండిపోతున్నాయి. ప్రజలకు సరైన వైద్యం అందుబాటులో లేకపోవడం కూడా ఒక పెద్ద సమస్యగా మారింది.

### ప్రజల ఆర్థిక భారం

దోమల వల్ల వ్యాధులు సోకినప్పుడు ప్రజలు పెద్ద మొత్తంలో డబ్బును ఖర్చు చేయాల్సి వస్తోంది. ప్రైవేట్ హాస్పిటళ్ల ఖర్చులు సామాన్య ప్రజలకు భారంగా మారుతున్నాయి. ప్రభుత్వ వైఫల్యం – నిద్రలో ఉన్న పాలకులు ప్రజలు ఇంతటి సమస్యలను ఎదుర్కొంటున్నా, రాజకీయ నాయకులు, అధికారులు పెద్దగా పట్టించుకోవడం లేదు. GHMC సకాలంలో చర్యలు తీసుకోవడంలో విఫలమవుతోంది. అప్రతిష్టకరమైన నియంత్రణ చర్యలు GHMC అధికారులు దోమల నియంత్రణకు చర్యలు చేపడుతున్నట్లు చెబుతున్నా, వాటి ప్రభావం చాలా తక్కువగా ఉంది. ఫాగింగ్ (దోమలను చంపే ద్రావణాలు స్ప్రే చేయడం) సరైన ప్రణాళికతో జరగడం లేదుఫోగింగ్ మెషీన్లు చాలావరకు పనిచేయడం లేదు GHMC సిబ్బంది కొంతమంది నిర్లక్ష్యం వహిస్తున్నారు, రాజకీయ నాయకుల అసలు ధీమానాయకులు ప్రచార ప్రయోజనాల కోసం మాత్రమే సమస్యలపై స్పందిస్తున్నారు. ఎన్నికల ముందు ప్రజల సమస్యలపై హామీలు ఇచ్చినా, తర్వాత పట్టించుకునే పరిస్థితి ఉండడం లేదు.అవినీతి, నిధుల దుర్వినియోగందోమల నివారణ కోసం ప్రభుత్వం కోట్లు ఖర్చు చేస్తున్నా, అవినీతి, నిర్లక్ష్యం కారణంగా ప్రజలకు సరైన ప్రయోజనం అందడం లేదు.

### సమస్యలకు పరిష్కార మార్గాలు

దోమల బెడదను అరికట్టేందుకు ప్రజలు, ప్రభుత్వం కలసి పని చేయాల్సిన అవసరం ఉంది.మురుగు కాలువలను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలి ప్రతి కాలనీలో రెగ్యులర్ ఫోగింగ్ చేపట్టాలిమురుగు నీటి శు ద్ధి కేంద్రాలను మెరుగుపరచాలి.అవినీతికి చెక్ పెట్టి నిధులను సద్వినియోగం చేయాలి.

### ప్రజల అవగాహన

ప్రజలు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలినిల్వ నీటిని తొలగించాలి దోమల నివారణకు హోమ్ రెమెడీస్ పాటించాలి.ప్రభుత్వ చర్యలపై ప్రజలు నిఘా పెట్టాలి. హైదరాబాద్ మాహానగరంలో దోమల బెడద ప్రజల ఆరోగ్యాన్ని పెనుముప్పుగా మార్చుతోంది. ప్రభుత్వం, GHMC, ప్రజలు సమిష్టిగా పని చేస్తే మాత్రమేదీనిపరిష్కారంసాధ్యమవుతుంది. రాజకీయ నాయకులు ఎన్నికల హామీల్లో మాత్రమే కాక, ప్రజల ఆరోగ్యంపై కూడా దృష్టిపెట్టాలి. ఆచరణాత్మకంగా చర్యలు తీసుకుంటేనే ప్రజలు ఆరోగ్యంగా జీవించగలరు అనేది రాజకీయ నాయకులు పాలకులు గుర్తు ఎరగాలి.



మన్నారం నాగరాజు
తెలంగాణ లోక్‌సత్తా పార్టీ
రాష్ట్ర అధ్యక్షులు
95508 44433

# రాందేవ్ రావు అస్పత్రి లో జర్నలిస్ట్ లకు మెగా వైద్య శిబిరం...

- **జర్నలిస్టుల కుటుంబాలకు ఆరోగ్య రక్షణ అభినందనీయం..ఎమ్మెల్యే లు అరికేపూడి గాంధీ, మాధవరం కృష్ణారావు..**
- **జర్నలిస్టుల పక్షాన కృతజ్ఞతలు తెలిపిన టియుడబ్ల్యూజె అధ్యక్షులు విరహత్ అలీ..**

**కూకట్ పల్లి మార్చి 9 వెలుతురు:**

కూకట్ పల్లిలోని రాందేవ్ రావు ఆసుపత్రిలో విలేకరులకు వారి కుటుంబ సభ్యులకు ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని పిఏ సి చైర్మన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికేపూడి గాంధీ, కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, బీజేపీ కూకట్ పల్లి ఇంచార్జి మాధవరం కాంతారావు, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె. విరహత్ అలీ, జనసేన కూకట్పల్లి ఇంచార్జి ప్రేమాకుమార్ లు వివిధ విభాగాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ఉరుకులు పరుగులతో ఉండే జర్నలిస్టులు, వారి కుటుంబాల పట్ల ప్రత్యేక శ్రద్ద తీసుకోని వైద్య పరీక్షలు చేయించడం




అభినందనీయమని అన్నారు. రాందేవ్ రావు అస్పత్రి నిర్వాహకులు చేపట్టిన కార్యక్రమం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. జర్నలిస్టులు సమాజ భద్రత కోసమే పనిచేస్తే విలేకరుల ఆరోగ్యాల కోసమే రాందేవ్ రావు అస్పత్రి విలేకరుల కోసం పాటుపడుతుందన్నారు. క్యాంపు లో జరుగుతున్న పరీక్షల గురించి ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ కమలాకర్, సీఈఓ డాక్టర్ యోబు లు వివరించారు. ఈ సందర్భంగా వివిధ రక్త పరీక్షలు, కిడ్నీ, గుండె, లివర్, షుగర్, ఎముకల పరీక్షలతో పాటు డైబెటిక్ నీరోపతీ, ఫుట్ హెల్త్ కేర్ పొడియటరీ, ఎముకల సాంద్రత, కళ్ల, డెంటల్ పరీక్షలు చేశారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో సుమారు 300 మంది పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. పరీక్షల అనంతరం వివిధ విభాగాలకు చెందిన వైద్య నిపుణులు పరిశీలించి తగిన సలహాలు సూచనలు చేశారు. కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావ్ పరిశీలించారు. ఈ క్యాంపు లో విక్రందేవ్ రావు , మీరా రావ్ , ప్రశాంత్ రెడ్డి, అపర్ణ రావ్ లు పర్యవేక్షణ చేశారు. శిభిరాన్ని ప్రముఖ రేఖి థెరపీ గ్రాండ్ మాస్టర్ లక్ష్మి కమలాకర్ క్యాంపు ని పరిశీలించి, ఆసుపత్రి అందిస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమం లో టియుడబ్ల్యూజె మేడ్చెల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, కార్యదర్శి వెంకట్ రామ్ రెడ్డి, కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎం ఏ కరీం, జర్నలిస్ట్ లు నవీన్ రెడ్డి, మాణిక్య రెడ్డి, నాగరాజు, రాహుల్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## ఎండిన వరి పంట పొలాలకు వెంటనే సాగునీరు అందించాలనీ డిమాండ్ చేసిన బిజెపి



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ మార్చ్ 9 :**
మండలంలోని మందోళ్ళ గూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఎండిన వరి పంటలను సందర్శించిన బిజెపి నాయకులు, ఆ ప్రాంత రైతులు వల్లూరి శ్రీను, వల్లూరి వెంకటయ్య, నెట్టు లింగయ్య , వల్లూరి శ్రీశైలం గార్ల వరి పంట పొలాలకు భూగర్భ జలాలు అడుగంటడంతో ఎండిపోతున్న పంటలను గొర్రెలు , మేకలు మేపుచున్నారు ,స్థానిక అధికారులు మండలంలోని అన్ని గ్రామాలలో ఎండుచున్న వరి పంటలను సందర్శించి నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి అందజేసి రైతులకు నష్టపరిహారము అందించాలని, కిలోమీటర్ దూరం నుండే మూసి పిలాయిపెల్లి కాలువ నీటిని ఈ గ్రామ రైతులకు తక్షణమే అందించాలనీ, వెంటనే ఆ ప్రాంతానికి సాగునీరు అందించనట్లయితే రైతులు ఇంకా నష్టపోయే ప్రమాదం ఉన్నది తక్షణమే యుద్ధ ప్రతిపాదికన ప్రత్యామ్నాయం ఆలోచించాలని భారతీయ జనతా పార్టీ కోరుచున్నది, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలు, 420 హామీలు నెరవేర్చలేక పోయారు, కనీసం రైతులని ఆదుకునే ఆలోచన చేయాలని ఈ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసి బిజెపి నాయకులు పత్రిక ముఖంగా తెలిపారు . ఈ పర్యటనలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, జిల్లా కార్యదర్శి బత్తుల జంగయ్య గౌడ్,మండల అధ్యక్షులు కైరం కొండ అశోక్ నాయకులు ఊడుగు యాదయ్య గౌడ్, చినుకని మల్లేశం యాదవ్, కట్ట కృష్ణ, రాధారపు సత్తయ్య, కాయితి ముత్యాలు, తేలు కుంట్ల శ్రీధర్, పబ్బు వంశీ,బాతరాజు సైదులు, వికాస్ తదితరులు పాల్గొన్నారు .

## మునుగోడు అసెంబ్లీలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేయాలి




**వెలుతురు న్యూస్, చౌటుప్పల్, మార్చ్ 9 :**
పట్టణ కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనములో ఆదివారం రోజున బూరుగు కృష్ణారెడ్డి అధ్యక్షతన తెలంగాణ రైతు సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిథిగా రైతు సంఘం జిల్లా నాయకులు దోనూరి నర్సిరెడ్డి హాజరై మాట్లాడుతూ చర్లపల్లి రిజర్వాయర్, నక్కల గండి ప్రాజెక్ట పనులు నత్తనడకన సాగుతున్నాయి, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేయడం లేదు త్వరగా చేయాలని డిమాండ్ చేస్తూ, ఈ చౌటుప్పల్ ప్రాంతానికి దగ్గర్లో ఉన్న మూసి జలాల ద్వారనైన సాగునీరు త్వరగా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, చీర్క అలివేలు, దోడ యాదిరెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి,చిర్కసంజీవరెడ్డి, శ్రీనివాస్ చారి, కొండే శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మమ్మ కుటుంబానికి పదివేల ఆర్థిక సహాయం అందించిన కందిమల్ల గోపాల్ రెడ్డి

- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు
- కందిమల్ల యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 9**
నీర్నంల గ్రామానికి చెందిన నోముల లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కందిమల్ల యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు కందిమల్ల గోపాల్ రెడ్డి లక్ష్మమ్మ కుటుంబాన్ని పరామర్శించి 10000 రూపాయల ఆర్థిక సహాయం అందించినారు. అనంతరం కందిమల్ల గోపాల్ రెడ్డి మాట్లాడుతూగ్రామంలో నిరుపేద కుటుంబలకు కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటానని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నోముల చిరంజీవి, సామాజిక కార్యకర్త నోముల యాదగిరి, యువజన నాయకులు చిప్పలపల్లి రామచంద్రం, ముత్యాల శివ, నోముల నరసింహ, మాజీ వార్డ్ మెంబర్ సుర్వి సతీష్, సుర్వి నవీన్, నోముల సుదర్శన్, నోముల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహ ఆవిష్కరణ



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 9**
మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు నందు నూతనంగా ఏర్పాటు చేసిన స్వర్గీయ భారతరత్న, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి , వనం చంద్రశేఖర్, కోమ్మాయిగూడెం గ్రామం నుంచి, అంజిరెడ్డి ,సామి మారయ్య , బాలగోని గణేష్, ఆగు ఆనంద్, గడ్డే ప్రభాకర్, ఎర్ర మాలింగం, గోపగోని మల్లయ్య నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు...

- ముఖ్య అతిథులుగా హాజరైన పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ, ఎంబిసి చైర్మన్ జెరిపేటి జైపాల్, మిషెల్ డొమినిక...
- పారిశుధ్య కార్మికుల కాళ్లు కడిగి సత్కరించిన కార్పొరేటర్ దొడ్ల, వెంకటేష్, యువ నేత రామకృష్ణ గౌడ్..





**కూకట్ పల్లి మార్చి 9 వెలుతురు:**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ 2వ, ఫేస్ లోని ఎం ఎల్.ఎన్ గార్డెన్స్ లో డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి శాసన సభ్యులు పి.ఎ. సి చైర్మన్ అరేకపూడి గాంధీ, ఎంబిసి అభివృద్ధి సంస్థ చైర్మన్ జెరిపేటి జైపాల్ , వియాట్రిస్ భారత సి.ఎస్.ఆర్, పరిపాలనా సేవల అధిపతి మిషెల్ డొమినిక హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా నిత్యం రోడ్లు శుభ్రం చేస్తూ పారిశుధ్య పనులు చేస్తున్న మహిళా కార్మికులను గౌరవిస్తూ కార్పొరేటర్, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ తో కలిసి వారి కాళ్ళు కడిగి వారిని గౌరవించారు. పారిశుధ్య కార్మికులు, డాక్టర్లు, ఉపాధ్యాయులు, పొదుపు సంఘాల సభ్యులు మొదలగు రంగాలలో సేవలందిస్తున్న మహిళలను సత్కరించి మహిళలందరికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ తల్లిగా లాలిస్తు, చెల్లిగా తోడుంటు, భార్యగా బాగోగులు చూస్తు, దాసిలా పనిచేస్తు కుటుంబ భారాన్ని మోస్తున్న మహిళలందరికీ పాదాభివందనాలు తెలిపారు. నేటి కాలంలోని మహిళలు విద్య, వైద్యం, వ్యాపారాలు, రాజకీయాలు, క్రీడలు, అంతరిక్షం, వంటి అన్ని రంగాల్లో అద్భుతంగా రాణిస్తున్నారు అని కొనియాడారు. మహిళలను గౌరవించడం ప్రతీఒక్కరి బాధ్యత అని గుర్తుచేశారు. ఇంత అభివృద్ధి చెందిన ఆధునిక సమాజంలో కూడా ఇంకా మహిళలను చిన్న చూపు చూస్తూ, కించపరుస్తూ, వారి మీద అఘాయత్నాలు చేస్తున్న మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని అన్నారు. విధిరాతను ఎదిరించి ఆత్మగౌరవానికి ప్రతీక నిలుస్తూ ఎందరో నారీమణులు చరిత్రలో తమకంటూ ఓ స్థానాన్ని సాధించుకున్నారు. వారందరిని స్మరించుకుంటూ స్త్రీ మూర్తులందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## శివాయి గూడెం లో వెయ్యి ఇండ్ల స్థలాలను తిరిగి పేదలకు ఇవ్వనున్న ప్రభుత్వం

**వెలుతురు, ఖమ్మం జిల్లా, మార్చి 9:**
ఖమ్మం ఆర్డీఓ తోజరిగిన చర్చలు సఫలం కావడంతో శివాయి గూడెం పరిధిలోని వెయ్యి ఇండ్ల స్థలాలను వెంటనే ప్రజలకు ఇవ్వాలని అధికారులు నిర్ణయించడంతో సీపీఎం పార్టీ నాయకులు ఆందోళన విరమించారు, దీంతో ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు, అయితే ఖమ్మం అసెంబ్లీ పరిధిలోని రఘునాథ పాలెం మండలం శివాయిగూడెం పరిధిలో అధికారులు రద్దు చేసిన వెయ్యి ఇళ్లు స్థలాలు తిరిగి వారికి ఇవ్వడానికి అంగీకారం తెలిపిన ఆర్డీఓ దీంతో ఖమ్మం డివిజన్ సీపీఎం పార్టీ నాయకుల ఆందోళన కు ఫలితం దక్కింది, ఈ నిరసన కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకులు, ఇండ్ల స్థలాల లబ్ధిదారులు పాల్గొన్నారు,







## ఆసరా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు అందజేత

- స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి హరికృష్ణ



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 9**
కక్కిరేణి గ్రామానికి చెందిన కట్టంగూరు సోమమ్మ కూతురు రాములమ్మ అనే తల్లి బిడ్డలు గత కొద్దిరోజుల నుండి ఏ పని చేయలేక నడవలేని స్థితిలో ఉన్న కుటుంబానికి ఈరోజు ఆసరా స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి హరికృష్ణ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి 25 కేజీల బియ్యంతో పాటు 14 రకాల నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబాలలో పెద్ద దిక్కు కోల్పోయిన వారి పరిస్థితిని గమనించి వారికి కనీసం 15 రోజులన్న వారికి కడుపునిండా అన్నం పెట్టే ప్రయత్నమే మా ఆసరా సంస్థ నిరంతరం కొనసాగిస్తుందని, వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త వేముల సైదులు,మంద మనోజ్,సింగారం శ్రీనివాసులు,అనసూర్య , భవ్య శ్రీ,పూజా,గుండు శంకరమ్మ,చిల్లా మధురవేణి, పారిజాత,ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర సెక్రటరీగా ఆత్మకూరు వాసి

**మక్తల్ వెలుతురు మార్చి 09:**




మక్తల్ నియోజకవర్గం ఆత్మకూరు మున్సిపల్ కేంద్రం ఆత్మకురు నివాసి అయినటువంటి కే. బోరింగ్ శ్రీనివాసులకు ఐ ఎన్ టి యు సి లో చోటు దక్కింది. హైదరాబాదులోని ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యాలయంలో ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి ఆదేశాల మేరకు మరియు ఐఎన్టియుసి జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ డి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు మక్తల్ నియోజకవర్గం ఆత్మకూరు మునిసిపల్ కేంద్రానికి చెందినటువంటి కే.బోరింగ్ శ్రీనివాస్ ని తెలంగాణ రాష్ట్ర ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ సెక్రటరీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసి నియామక పత్రం అందజేసింది, ఈ సందర్భంగా ఆత్మకురు వాసులు హర్షద్వానాలు వ్యక్తం చేస్తున్నారు.





చింతపల్లి మండల పరిధిలోని కురుమ పల్లి గ్రామానికి చెందిన కట్ట జైపాల్-పుష్పమ్మ గార్ల కుమారుడు కట్ట శ్రీకాంత్ నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొన్న సెంట్రల్ సెన్సార్ బోర్డు నెంబర్ దావ శైలజ శ్రీనివాస్ దంపతులు మరియు బజారు మల్లికార్జున్,కొంక మహేందర్,వెంకన్న,కట్ట మోహన్ పాల్గొన్నారు

**చింతపల్లి వెలుతురు మార్చి 09:**

# మార్చి 10వ తేదీ నుండి ప్రజావాణి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ మార్చి 09**

పట్టభద్రులు, ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుల ఎన్నికల నేపథ్యంలో నిలిపివేయబడిన ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 10వ తేదీ నుండి నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఈ నెల 8వ తేదీన ముగియడంతో ప్రజావాణి కార్యక్రమాన్ని యధాతథంగా నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు ఈ విషయాన్ని గమనించి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# టీమిండియా విజయంపై ప్రధాని మోదీ స్పందన

**న్యూఢిల్లీ వెలుతురు మార్చి 09:**

దుబాయ్ లో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో టీమిండియా విజయం సాధించడంతో యావత్ భారవతాని పులకించిపోయింది. వన్డే ఫార్మాట్ లో నిర్వహించిన ఈ టోర్నీలో టీమిండియా ఛాంపియన్ గా అవతరించింది. దీనిపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఒక అసాధారణ ఆట... ఒక అసాధారణ ఫలితం అంటూ టీమిండియా గెలుపును కీర్తించారు. "ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని ఇంటికి తీసుకువస్తున్న మన క్రికెట్ టీమ్ ప్రదర్శన పట్ల గర్విస్తున్నాను. టోర్నీ ఆసాంతం అద్భుతంగా ఆడారు. అమోఘమైన ఆల్ రౌండ్ షోతో అలరించిన మన జట్టుకు శుభాభినందనలు" అంటూ మోదీ సోషల్ మీడియాలో పేర్కొన్నారు.

# బికేపంయు జాతీయ కౌన్సిల్ సమవెశాలలో తెలంగాణ రాష్ట్ర రిపోర్ట్ ప్రవేశ పెట్టిన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య




**న్యూఢిల్లీ వెలుతురు మార్చి 09:**

2025 మార్చి 8 10 తేదీలలో జరిగే జాతీయ కౌన్సిల్ సమావేశాలు న్యూఢిల్లీ అజయ్ భవన్లో జరుగుతున్న సమావేశంలో తెలంగాణ తరఫున మాట్లాడుతున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని దేశవ్యాప్తంగా పకడ్బందీగా అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ కూలీలను విస్మరించారని ఆయన అన్నారు దేశవ్యాప్తంగా కోట్లాదిమంది ఉపాధి కూలీలు ఉన్నప్పటికీ ఈ సంవత్సరం బడ్జెట్లో కేవలం 86000 కోట్లు కేటాయించి చేతులు దులుపుకున్నారని కూలీలకు పని కల్పించాలంటే దేశంలో రెండు లక్షల కోట్ల రూపాయలను ఉపాదానికి కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైతున్నాయని పేదలకు ఇండ్లు పెన్షన్లు రేషన్ కార్డులు అందించాలని ఆయన అన్నారు భూమి లేని వ్యవసాయ కూలీలకు కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వాలని ఇండ్లు నిర్మించి ఇవ్వాలని విద్య వైద్యం అందించాలని డిమాండ్ చేశారు పెరిగిన ధరలకు అనుగుణంగా ఉపాధి హామీ కూలి రేట్లు రోజుకు 700 రూపాయలు ఇవ్వాలని సంవత్సరానికి ?200 రోజులు ఉపాధి హామీ పనులు కల్పించాలని పని చేసి చోట మౌలిక వసతులు టెంట్లు మెడికల్ కిట్లు పనిముట్లు అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని భూమిలేని పేదలకు సాగుభూమి ప్రభుత్వ భూమిని పంచాలని అదేవిధంగా గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలను తక్షణమే పూర్తిగా అమలు చేయాలని గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ఉన్నటువంటి పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు దేశవ్యాప్తంగా ఉన్నటువంటి గ్రామీణ పేదల సమస్యల కోసం ఈ సమావేశాల్లో పలు తీర్మానాలు చేసి భవిష్యత్తు పోరాటానికి సన్నద్ధమవు తున్నామని ఆయన తెలిపారు సమావేశంలో తాటి వెంకటేశ్వరరావు సుజన్ కుమార్ బాబు శంకర్ స్వరూప భాస్కర్ వెంకటమ్మ పాల్గొన్నారు

# సోషల్ మీడియాలో అల్లకల్లోలం సృష్టించిన వెంకటేశ్వర్లు పోలీసుల ముళ్లకంపులో

**కారేపల్లి వెలుతురు మార్చి 09:**



కారేపల్లి మండలానికి చెందిన వెంకటేశ్వర్లు అనే వ్యక్తి వృత్తిరీత్యా బైక్ మెకానిక్ కావచ్చు, కానీ అతని అసలైన ప్రవృత్తి మాత్రం ఎక్కడి గొడవలో అక్కడ తలదూర్చి, అమాయకులను మోసం చేసి డబ్బులు గుంజడం. డబ్బు కోసం ఎంతకైనా దిగజారే అతని నీచమైన ఆలోచనలు చివరికి అతనిని పోలీసుల వలలో పడేలా చేశాయి. వాస్తవానికి వెంకటేశ్వర్లును చట్ట పరిధిలోకి తీసుకురావడం అనివార్యమైంది. ఎందుకంటే అతను సోషల్ మీడియాను ఓ ఆయుధంగా మలుచుకొని, ఇతరులపై అవాస్తవ ఆరోపణలు చేస్తూ, తప్పుడు ప్రచారాలు నిర్వహిస్తూ బ్లాక్‌మెయిల్ చేయడాన్ని అలవాటుగా మార్చుకున్నాడు. భూమి వివాదాలు, వ్యక్తిగత తగాదాలు, పరస్పర విభేదాలు ఏ అంశమైనా తనకు సంబంధం లేకున్నా వినిపించిన ప్రతి గొడవలో తలదూర్చి, తప్పుడు ఆరోపణలు చేస్తూ డబ్బులు పిండుకునే పనిలో పడ్డాడు. తన పద్ధతుల వల్ల బాధితులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ పోలీసులను ఆశ్రయించినా అతని దుర్మార్గం ఆగలేదు. రెవెన్యూ అధికారులు వెంకటేశ్వర్లును అనేకసార్లు హెచ్చరించారు. అతనిపై నోటీసులు జారీ చేశారు. అయినప్పటికీ అతను ఎవరికీ లెక్కచేయకుండా తన దారిలో నడుస్తూ తన మోసాలకు రెక్కలు తొడిగాడు. ఇక చివరికి అధికార యంత్రాంగం నడుం బిగించి వెంకటేశ్వర్లును అదుపులోకి తీసుకున్నారు. అతనిపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేయగా, ఇప్పటి వరకు 10 కేసులు నమోదయ్యాయి. ఇంకా అనేక ఫిర్యాదులు పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. సోషల్ మీడియాలో అసత్య ఆరోపణలు, బ్లాక్‌మెయిల్, ఇతరుల జీవితాల్లో కల్లోలం సృష్టించిన వెంకటేశ్వర్లు ప్రస్తుతం జైలులో ఊచలు లెక్కపెడుతున్నాడు. ఆయన మోసాల వల్ల ఏళ్ల తరబడి నష్టపోయిన బాధితులు ఇప్పుడు పోలీసుల చర్యకు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండల ప్రజలు సైతం పోలీసుల తక్షణ చర్యను అభినందిస్తూ, వెంకటేశ్వర్లుపై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసు కూడా నమోదు చేయాలని గిరిజన సంఘాలు గట్టిగా డిమాండ్ చేస్తున్నాయి. "బ్లాక్‌మెయిల్ రాజకీయాలు, డబ్బు కోసం చేసే మోసాలు ఎంతకాలం నడుస్తాయి?" అనే ప్రశ్నకు పోలీసులు చక్కటి సమాధానం ఇచ్చారు. నేరస్తులకు, నిరాధార ఆరోపణలు చేసి ఇతరుల జీవితాలతో ఆటలాడే వ్యక్తులకు ఇకపై రాష్ట్రవ్యాప్తంగా ఇదే గుణపాఠం కావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. ఇప్పటికైనా సోషల్ మీడియా వేదికగా చెలరేగిపోతూ, అవాస్తవ ఆరోపణలు చేసి ఇతరులను బెదిరించే వారికి ఈ ఘటన మేలుకొలుపు కావాలని మండల ప్రజలు స్పష్టంగా తెలిపారు.

# మానవత్వం చాటుకున్న పదవ తరగతి పూర్వ విద్యార్థులు



**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు మార్చ్ 08:**

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రానికి చెందిన 2000-2001 జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి బ్యాచ్ మిత్రులు కలిసి తోటి స్నేహితురాలు సునీత భర్త మరణించిన విషయాన్ని తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి 57,600 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న నాటి స్నేహాన్ని మరవలేక చదువుకున్న విద్యార్థులు మా పాఠశాలకు సంబంధించిన ఏ ఒక్కరికి ఏలాంటి ఇబ్బందులు జరిగినా మా సహాయ సహకారలు ఎల్లవేళలా ఉంటాయని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో రమణ, మహేశ్వరి, జయ కిషోర్, రాజు, మురళి, బాలరాజు,కిరణ్, బాలకృష్ణ, మహేష్ శంకర్ వెంకటేష్ రవి,శ్రవణ్, రమేష్, ధనంజయ్, ప్రతాప్, భాను, భాస్కర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఉప్పల లింగ స్వామి



**వెలుతురు, సంస్థాన్ నారాయణ పూర్, మార్చి 9:**

సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన భూపని గోపాల్- నర్సమ్మ దంపతుల కుమారుడు నరేష్- శ్వేత దంపతుల వివాహం స్థానిక జైహింద్ ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఆశీర్వదించారు .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, భూపని బలరాం, కొండ శ్రీకాంత్, యువజన కాంగ్రెస్ నాయకులు ఉప్పల నాగరాజు, గునిగంటి రాజు, మారగోని శంకర్ గౌడ్, బద్ధుల మురళి యాదవ్, భూపని పెద్దులు, రాములు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలన అర్థం కాక అయోమయంలో ప్రజలు

**ఎల్ఆర్ఎస్ పై అప్పుడు ఒకమాట, ఇప్పుడు ఒకమాట....**

**మార్చి 31లోపు కట్టితే 25% రిబేట్ ఇస్తామనడం జనాలను మోసం చేయడమే...**

**ఎల్ఆర్ఎస్ ను ఉచితంగా చేసేంతవరకు ప్రజలకు మద్దతుగా బిఆర్ఎస్ పోరాటం...**

**బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకుడు నామ రవి కిరణ్..**



**జహీరాబాద్ వెలుతురు మార్చి 08:**

మార్చి 31లోపు కట్టితే 25% రిబేట్ ఇస్తామనడం జనాలను మోసం చేయడమేనని బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకుడు నామ రవి కిరణ్ ఆరోపించారు. ఆదివారం మధ్యాహ్నం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణములోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గం బి.ఆర్.ఎస్ నాయకులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం వారు పత్రిక ప్రకటన విడుదల చేశారు. వారు పత్రిక ప్రకటనలో వెల్లడించిన వివరాల ప్రకారం.... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎల్ఆర్ఎస్ ఫ్రీ అని ప్రకటించి, ఇప్పుడు ఎల్ఆర్ఎస్ ఫీజు కట్టాలని ప్రభుత్వం ఎందుకు చెబుతోంది అని ప్రశ్నించారు. మార్చి 31లోపు కట్టితే 25% రిబేట్ ఇస్తామనడం జనాలను మోసం చేయడమేనని వారు ఆరోపించారు. కాంగ్రెస్ పాలన అర్థం కాక ప్రజలు అయోమయంలో ఉన్నారని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకమాట, అధికారంలో వచ్చాక ఒకమాట మాట్లాడుతున్నారు. ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేసేంతవరకు ప్రజలు ఎవరు కూడా డబ్బులు చెల్లించవద్దని, ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేసేంతవరకు ప్రజలకు మద్దతుగా బి.ఆర్.ఎస్ పోరాటం చేస్తుందని అన్నారు. ఆరు హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోంది. ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైంది అని అన్నారు. ప్రజల వ్యతిరేకతను దృష్టిలో ఉంచుకొని లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించడం లేదు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. ఈ సమావేశంలో మాజీ పట్టణ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ యాకూబ్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు బండి మోహన్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు శివప్ప, నాయకులు అప్పి రాజ్ తదితరులు పాల్గొన్నారు.


# శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి జాతరలో పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్

**పటాన్‌చెరు మండలం వెలుతురు మార్చి 09:**



పటాన్‌చెరు మండలం భానూరు గ్రామంలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గారు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ పవిత్రమైన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర వేడుకలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉంది. ఇలాంటి ఉత్సవాలు మన భక్తి, సంప్రదాయాలు, సామాజిక సమైక్యతకు ప్రతీక. గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ భక్తిశ్రద్ధలతో ఈ జాతరను ఘనంగా నిర్వహిస్తున్నందుకు అభినందనలు తెలిపారు.

# డొంక దారిలో బైక్ పై కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి






రాజ్ గోపాల్ రెడ్డి గారి ప్రత్యేక చొరవతో తమ గ్రామాలలోని చెరువులకు కృష్ణానది జలాలు రావడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు ఆయా గ్రామాల ప్రజలు...



**మునుగోడు వెలుతురు మార్చి 09:**

బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు నుండి మునుగోడు మండలంలోని చెరువులను నింపడానికి తన సొంత డబ్బులతో కిలోమీటర్ మేర కాలువ తవ్వించి కృష్ణా జలాలతో చెరువులను నింపుతున్నారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మునుగోడు మండలంలోని రత్తిపల్లి, బీరెల్లిగూడెం, పులిపల్పుల గ్రామాలకు సాగునీరు అందించే పులిపలుపుల చెరువులోకి కృష్ణా జలాలు చేరడంతో కృష్ణా జలాలకు ప్రజలతో కలిసి పూజలు చేశారు... అనంతరం బైక్ పై డొంకదారిలో కృష్ణా జలాలు పారుతున్న ప్రాంతం తోపాటు చెరువులోకి ఎలా చేరుతున్నాయని పరిశీలించారు... చెరువు కట్ట వద్ద నుండే ఇరిగేషన్ అధికారులకు ఫోన్ చేసి వీలైనంత తొందరగా చెరువులు నింపేలా నీటిని పెంచాలని అన్నారు... ఇప్పటికే భూగర్భ జలాలు కనిష్ట స్థాయికి పడిపోతున్న తరుణంలో గ్రామాలలో సాగునీటికి తాగునీటికి ఇబ్బంది కలగకుండా కృష్ణా జలాలతో చెరువులు నింపుతున్నారు... కోమటిరెడ్డి





# అంజనీపుత్ర ఎస్టేట్స్ ఆధ్వర్యంలో లక్ష రూపాయల ప్రధమ బహుమతి

- ప్రథమ బహుమతి సన్ని టీం గెలుపు
- మల్లికార్జున సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ 50 వేల రూపాయలు రెండవ బహుమతి
- రెండో బహుమతి బూడిది గడ్డ బస్తీ టీం గెలుపు
- హరీష్ మెమోరియల్ క్రికెట్ ఆధ్వర్యంలో పాల్గొనున్న క్రికెట్ టీములు








**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ మార్చి 09**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని ఏఎంసీ 2 గ్రౌండ్ లో నిర్వహిస్తున్న బెల్లంపల్లి ప్రీమియం లీగ్ పోటీలలో బెల్లంపల్లి నియోజకవర్గం లోని 14 టీంలు ఉన్నాయి. గత పది రోజులుగా జరిగిన క్రికెట్ టోర్నమెంట్ లో సన్నీ బాబు క్రికెట్ టీం మొదటి బహుమతిగా లక్ష రూపాయలు గెలుపొందింది. రెండో బహుమతిగా 50వేల రూపాయలు బూడిదిగడ్డ బస్తి టీం గెలుపొందింది. ఈ టోర్నమెంట్లో సీనియర్ ప్లేయర్ యాదండ్ల భాస్కర్ నేతృత్వంలో కోచ్ బండారి ప్రవీణ్ నేతృత్వంలో పలు టీమ్లపై విజయం సాధించారు. మొదటి బహుమతి ఫన్నీ క్రికెట్ టీం గెలుపొందడంతో అంజనీపుత్ర ఎస్టేట్స్ చైర్మన్ గుర్రాల శ్రీధర్ లక్ష రూపాయల బహుమతి ప్రధానం చేశారు. ఈ క్రికెట్ పోటీలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించి గొప్ప బహుమతిని ప్రధానం చేయడం గర్వకారణం అన్నారు.

## బోరజ్, జైనథ్ మండలంలలో వివిధ కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయల్ శంకర్





**ఆదిలాబాద్ వెలుతురు మార్చి 09:**

ప్రపంచమంతా భారతదేశం వైపు చూస్తున్నదని.. హిందువుల యొక్క పండగలపై ప్రపంచమంతా చర్చ జరుగుతుందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు బోరాజ్ మండలం .. జైనథ్ మండలం సాంగి గ్రామంలో లో నూతన రామాలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సనాతన ధర్మంపై రీసెర్చ్ జరుగుతుందన్నారు. సనాతన ధర్మంలో పుట్టడం మనం చేసుకున్న అదృష్టమన్నారు. కావున ప్రతి ఒక్కరూ ఐక్యతగా ఉండాలని పేర్కొన్నారు. కలిసికట్టుగా ఆలయ నిర్మాణం చేసుకున్న కాలనీవాసులకు అభినందనలు తెలిపారు కార్యక్రమంలో బిజెపి నాయకులు నగేష్ సన్నీ అశోక్ రెడ్డి .విశాల్ శివ . పాల్గొన్నారు.

## 8 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రహదారి నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే పాయల్ శంకర్

**జైనథ్ మండలం వెలుతురు మార్చి 09:**



కేంద్ర ప్రభుత్వం ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా గ్రామాలలో నెలకొన్న సమస్యలతో పాటు మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. జైనథ్ మండలం న్యూ సాంగి, ఓల్డ్ సాంగి లలో మండలంలోని 8 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రహదారి నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఇటీవల ఎన్నికల కోడ్ రావడం కారణంగా అభివృద్ధి పనులు కొంత ఆలస్యం అయిందని పేర్కొన్నారు. గ్రామాల నుండి జిల్లా కేంద్రాలకు వెళ్లే రహదారుల అభివృద్ధికి తో పాటు, గ్రామాల నుండి వ్యవసాయ క్షేత్రాలకు రహదారులకు ఓ ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు కరుణాకర్ రెడ్డి అశోక్ రెడ్డి నగేష్ విశాల్ వెంకన్న వైభవ్ తదితరులున్నారు

# ప్రభుత్వాన్ని నమ్ముకుని రోడ్డున పడ్డ గుత్తేదార్...

- వీధికి ఎక్కిన సర్కార్ పరువు..!!
- కమిషన్లు తీసుకుంటూ పెద్ద కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లింపులు..
- ప్రైవేట్ ఫైనాన్సుల్లో, బ్యాంకుల్లో అప్పులు తీసుకొని పనులు చేస్తే ఏళ్లుగా బిల్లులు లేవు...
- కమిషన్ ఇస్తేనే బిల్లులు ఇచ్చే సంస్కృతిని మానుకోవాలి... చిన్న కాంట్రాక్టర్లను ఆదుకోవాలి...
- కాంట్రాక్టర్ మహమ్మద్ అమానుల్లా గౌరీ ఆవేదన..

**జహీరాబాద్ వెలుతురు మార్చి 09:**





మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ ఆదేశాల మేరకు, సంబంధిత శాఖల ద్వారా టెండర్లలో దక్కించుకున్న పనులు పూర్తి చేసి, సంబంధిత అధికారులు పనులకు నాణ్యత ప్రమాణలు తనిఖీ చేసి దానికి సంబందించిన ఎంబి లు రికార్డు చేసి ఏడాదికి పైగా అవుతున్న ఇప్పటివరకు బిల్లులు రకపోవడంపై సినియర్ సివిల్ కాంట్రాక్టర్ మొహమ్మద్ అమనుల్ల గౌరి ఆవేదన వ్యక్తం చేశారు. గతేడాది ఏప్రిల్ 24, 2024 నాడు బిల్లుకు సంబంధించి చెక్కును తయారుచేసి ట్రెజరికి పంపగా ఇప్పటివరకు డబ్బులు రాలేదని, ప్రభుత్వం నియమం ప్రకారం టోకెన్ నెంబర్ల ఆధారంగా కాంట్రాక్టర్లకు ప్రాధాన్య క్రమంలో బిల్లులు చెల్లిస్తారని అన్నారు.కాని ఇక్కడ సంబంధిత అధికారులు నియమ నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా కమిషన్ పుచ్చుకొని టోకెన్ నెంబర్లు ప్రకారం కాకుండా ఇతరులకు చెల్లిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 24 ఏప్రిల్ 2024 నాడు బిల్లు చెల్లింపు కోసం ప్రతిపాదించగా ఇప్పటివరకు బిల్లు క్లియర్ కాలేదు, కానీ అప్పుడే ఇంకో కాంట్రాక్టర్ కి చెందిన బిల్లు 24 ఏప్రిల్ 2024 నాడు రూపాయలు 1కోటి 31 లక్షల 61 వెయ్యిలు, 769 రూపాయల చెక్కు ట్రెజరికి పంపగా 18 జులై 2024 నాడే అనగా రెండున్నరా నెలల్లోనే బిల్లు జమ అయిందని, మరో మూడు చెక్కులు అనగా 24 ఏప్రిల్ 2024 నాడు 60 లక్షల 92 వెయ్యిల 603 రూపాయలు, రెండవ చెక్కు 70 లక్షల 10 వెయ్యిల 561 రూపాయలు, మూడవ చెక్కు 54 లక్షల 31 వెయ్యిల 255 రూపాయలు అనగా మొత్తం 1కోటి 85లక్షల 34 వెయ్యిల 419 రూపాయల విలువగల చెక్కులను జారీ చేయగా 13 డిసెంబర్ 2024 నాటికి బిల్లులు ఖాతాలో జమ అయ్యాయి, మరో రెండు చెక్కులు 24 ఏప్రిల్ 2024 నాడు 1,51,34,618, 45,08,614 మొత్తం విలువ 1 కోటి 96 లక్షల 43 వెయ్యిల 232 రూపాయల విలువగల చెక్కులు జారీ చేయగా అవి కేవలం మూడు నెలల్లోనే అనగా 4 జులై 2024 నాటికే ఖాతాలో బిల్లులు జమ అయ్యాయి, ఏప్రిల్ 24, 25, 26,27 తేదీ 2024 నాడు నాలుగు చెక్కులు అనగా 45,24,376, 8, 39, 890, 8,66,643, 39,38,953, 15,01,003 అనగా 1కోటి 16లక్ష 10 వెయ్యిల 865 రూపాయల విలువ గల చెక్కులు 17 అక్టోబర్ 2024, 21 ఆగస్ట్ 2024, 23 అక్టోబర్ 2024 మరియు 15 జనవరి 2025 నాడు సంబంధిత కాంట్రాక్టర్ల ఖాతాల్లో నాలుగు ఐదు నెలల్లోనే జమ చేశారని, మే 4, 2024 నాడు 17,56,719, 13,93,815, 32,35,953, 61,33,169 అనగా 1కోటి 24లక్షల, 19 వెయ్యిల 656 రూపాయల చెక్కును జమ చేయగా 15 జనవరి 2025 నాడు కాంట్రాక్టర్ల ఖాతాల్లో జమ చేశారని, 6 ఆగస్టు 2020 రెండు చెక్కులు అనగా 91,89,062 మరియు 59,51,278 అనగా 1కోటి 51లక్షల 40వెయ్యిల 340రూపాయల చెక్కులను జమ చేయగా 13డిసెంబర్ 2024 నాడు అనగా నాలుగు నెలల్లోనే కాంట్రాక్టర్ ఖాతాకు జమచేశారని, 31 ఆగస్ట్ 2024 నాడు 11,73,845 రూపాయల విలువగల చెక్కును జమ చేయగా 15 జనవరి 2025 నాడు ఖాతాలో జమ చెయ్యడం జరిగిందని, మొత్తం విలువ అక్షరాల 9 కోట్లు 18 లక్షల, 44 వెయ్యిల, 126 రూపాయలు ఉందని, దానికి గల కారణం వారు బిల్లుకోసం కమిషన్ చెల్లించగా తాను కమిషన్ ఇచ్చేస్థాయిలో లేకపోవడంతో తన బిల్లులు ఆపివేసినట్టు తెలిపారు. డిగ్రీలు చదువుకొని ఉపాధి లేక స్వయం ఉపాధి కోసం కాంట్రాక్టు లైసెన్స్ లు తీసుకొని ప్రభుత్వంపై నమ్మకంతో బ్యాంకుల్లో ప్రైవేట్ ఫైనాన్సో అప్పులు తీసుకొచ్చి పనులు చేసి వచ్చే డబ్బుల కోసం పడిగా అప్పుల కాయడం సరైనది కాదని అన్నారు. సరైన నాణ్యత ప్రమాణాలు పాటించి పనులు చేసిన తర్వాత సంవత్సరాలు గడిచినా కూడా బిల్లులు చెల్లించడంలో జాప్యం చేస్తున్న ప్రభుత్వం, బిల్లులు చెల్లించడానికి కమిషన్లు పుచ్చుకున్న వారికే ప్రాధాన్యత ఇవ్వడం సరైనది కాదని అన్నారు. కేవలం అదే కాకుండా తన తరువాత చేసిన మరిన్ని పనులకు 3 నెలల వ్యవధిలోనే బిల్లులు చెల్లించారని, బిల్లుల చెల్లింపులో కమిషన్ పుచ్చుకొని నిబంధనలకు విరుద్ధంగా తనకంటే తరువాత పని చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లింపులు చేసిన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకొని తనకు రావలసిన బిల్లులను వెంటనే చెల్లించాలని ఉన్నత అధికారులతో కోరారు. నా విమర్శలు తప్పు అని అధికారులు భావిస్తే తాను ఎక్కడైనా ఆధారాలతో మీడియా ముందు చర్చలకు సిద్ధమని, దీనికి అధికారులు సిద్ధమా అని అన్నారు.

# సోషల్ మీడియాలో జాతీయవాద ప్రభావం కీలకం

- సోషల్ మీడియా సంగమం ప్రోగ్రాం లో వక్తలు నవత దేశ్ పాండే, ప్రదీప్ కుమార్





**కరీంనగర్ వెలుతురు మార్చి 09:**

సోషల్ మీడియాలో జాతీయవాద ప్రభావం కీలకంగా మారిందని ప్రముఖ యూట్యూబర్, జర్నలిస్ట్ నవత దేశ్ పాండేఅన్నారు.సమాచార భారతి కల్చరల్ అసోసియేషన్ కరినగర్ శాఖ ఆధ్వర్యంలో సోషల్ మీడియా సంగమం ప్రోగ్రాం ఆదివారం స్థానిక పాండురంగ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో 'భారతీయ సమాజంలో స్త్రీ" అనే అంశం పై జర్నలిస్ట్ నవత మాట్లాడారు. ఆడవారిని గౌరవించే సుసాంప్రదాయం కేవలం హిందూధర్మంలోనే ఉందని,భారతీయ మహిళలు ప్రపంచంలోని అన్ని సాంప్రదాయాలలోని మహిళల కన్నా ఆదర్శవంతమైనవారని చెప్పారు. ప్రస్తుతం భారతీయ సంస్కృతీ సాంప్రదాయాల మీద సామాజిక మాధ్యమాలలో విషప్రచారం జరుగుతోందని , దానిని ఎదుర్కోడానికి ప్రతీ మహిళ వీరనారి ఝాన్సీలక్ష్మీభాయి లాగా శక్తిస్వరూపిణిలా మారి తప్పుడు ప్రచారాల్ని. తిప్పికొట్టాలని, భారతీయ మూలాలను మరవకూడదని తెలిపారు. ఆడవారంటే వంటింటి కుందేల్లు కాదని, వారు విజ్ఞానగనులని వేదకాలం నుండి నిరూపింపబడుతుందన్నారు. వేదకాలం నుండి మహిళలకు అపారమైన గౌరవం ఉండేదని, మగవాడు ఆచరించే ప్రతి ధర్మకార్యం లోను సమానమైన స్థానం స్త్రీ కి ఉందన్నారు. దీనివల్ల సాన్నిహిత్యం పెరిగి స్నేహం దృఢమవుతోందని, అందుకే ఆమెకు అర్ధాంగి అనే పేరు సార్ధకమైందని, ఆనాటి ఈ మహోన్నతభావనే ఈనాటికి స్త్రీలపై ఉత్తమమైన ప్రభావాన్ని చూపించి తన బాధ్యతలను అభ్యుదయ పథంలో ప్రకాశిస్తోందని తెలిపారు. అతి పవిత్రమైన వేదాలలో మంతద్రష్టలుగా స్త్రీలు ఉన్నారన్నారు. "యత్రనార్యస్తుపూజ్యంతే రమంతే తత్రదేవతా." అన్న మనుస్మృతి ప్రకారం ఎక్కడైతే స్త్రీలు గౌరవింపబడతారో అటువంటి చోట దేవతలు నివసిస్తారన్న వాక్యాన్ని పరమప్రమాణంగా స్వీకరించిన ఈ భారతీయ సమాజంలో అనాదిగా స్త్రీలు పూజింప బడుతూ, గౌరవింపబడుతూ, సమాజంలో వారి పాత్రను అత్యంత సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. పురాణకాలం నుంచి ఈనాటి వరకు ఎటువంటి సవాలునైనా స్వీకరిస్తూ తను దేనికీ తక్కువ కాదని నిరూపించుకుంటోంది మహిళ., మహిళలో జాతీయవాద భావజాలం మరింత పెరగాలని ఆశిస్తున్నానని ఆమె ఈ సందర్భంగాపేర్కొన్నారు.సమాచార భారతి సంయుక్త కార్యదర్శి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ సోషల్ మీడియా యాక్టివిస్టుల కలయికే ఈ సోషల్ మీడియా సంగమం ముఖ్యోద్దేశమని తెలిపారు. నెట్వర్కింగ్, ట్రెండ్ సెట్టింగ్ లక్ష్యంగా నిత్య శక్తితో ముందుకుసాగాలని పిలుపునిచ్చారు.సోషల్ మీడియా లోని అసత్య కథనాలని సరైన నిజాలతో తిప్పికొట్టడంలో సోషల్ మీడియా కార్యకర్తలు క్రియాశీలంగా ఉండాలని తెలిపారు. అలాగే,సోషల్ మీడియా ద్వారా కంటెంట్ అందించేవారంతా ఆ కంటెంట్ ప్రభావం సమాజంపై ఏ విధంగా ఉంటుందనేది ఆలోచించి, దేశానికి మేలు చేసే రీతిలో ప్రధాన స్రవంతి మీడియాని సైతం ప్రభావితం చేసేలా పనిచెయ్యాలని సూచించారు. సమాజం పట్ల బాధ్యతను గుర్తెరిగేలా మీడియాను నడిపించగలగాలన్నారు. ప్రతి ఒక్కరూ మన దేశం, మన సమాజం, మన సంస్కృతి అనే దృష్టికోణంతో శక్తిమంతమైన కథనాలు ఇవ్వాలని తెలియజేస్తూ, సోషల్ మీడియాలో కంటెంట్ క్రియేటర్లు కథనాన్ని ఆసక్తి కలిగించేలా మొదలుపెట్టడం, వీలైనంత క్లుప్తతను పాటించడం వంటి అంశాలపై దృష్టి సారించాలని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో తడిగొప్పుల శంకరయ్య,పురాణం రాము,గీకూరి శ్రీనివాస్ ,సామల కిరణ్,కట్టావేణుగోపాల్,ఎలగందుల సత్యనారాయణ, విమల్ , బాలరాజు తదితరులతో పాటు అనేక మంది కార్యకర్తలు , సోషల్ మీడియా బాధ్యులు పాల్గొన్నారు.



# జనగణనతో తేలనున్న అసలు జనాభా

- జనాభా ప్రాతిపదికన ప్రణాళికలు అవసరం

**న్యూఢిల్లీ,మార్చి9( వెలుతురు):**



మన దేశంలో చివరిసారిగా 2011లో జనగణన జరిగింది. మళ్లీ 2021లో జనగణన జరగాల్సి ఉండగా, కరోనా కారణంగా వాయిదా పడింది. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం నిర్ణయం ప్రకారం 2025 మొదటి త్రైమాసికంలో జనగణన ప్రారంభం కానున్నది. అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికత, డిజిటల్ గవర్నెన్స్ వల్ల ఏడాదిలోగా పక్రియ సమర్థవంతంగా పూర్తవుతుందని కేంద్ర ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి. సకాలంలో జనగణన పూర్తయితే దేశంలో జనాభా సంఖ్య తేలనుంది. అందులో స్త్రీపురుష జనాభా వివరాలు వస్తాయి. దీని ఆధారంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సి ఉంటుంది. దీంతోపాటే నియోజకవర్గాల పునర్విభజనకు కూడా మార్గం సుగమం అవుతుందని రాజకీయ పార్టీల ఆశగా ఉంది. ఎలాగూ జనగణన తప్పదు కనుక అనేక కీలక అంశాలపైనా శాశ్వత నిర్ణయాలు తీసుకోవాల్సిన అసవరం ఉంది. దేశం ఎదుర్కొంటున్న సవాళ్లను దృష్టిలో పెట్టుకుని అవసరమైన మేరకు రాజ్యాంగ సవరణలను ఆమోదించుకోవాలి. ఒకేదేశం ఒకేచట్టం ఇందులో ప్రధాన మైనది. జనాభా నియంత్రణ కూడా అంతే ప్రధానమైనది. వనరులు తగ్గిపోతున్న క్రమంలో జనాభా నియంత్రణ లేకుండా సాగితే దేశంలో అరాచకం ప్రబలే ఆస్కారం ఉంది. దీనిని గమనించి కేంద్రం చర్యలు తీసుకుంటే మంచిది.అలాగే కాంగ్రెస్ పార్టీ కులగణనతో దేశంలో విభజన రాజకీయాలు చేస్తోంది. దీనిపైనా స్పష్టత రావాల్సి ఉంది. కులాలను పక్కన పెట్టేలా కఠిన రాజ్యాంగ చర్యలకు ఉపక్ర మించాలి. కులాల పేరుతో దేశాన్ని చీల్చే ప్రక్రియ సరైనది కాదు. ఆధునిక సమాజంలో ఇంకా కులాలను పట్టుకుని వేళ్లాడడం కూడా అంతమంచిది కాదు. ప్రజల్లో ఆడా,మగా, ఉన్నవారు, లేని వారు అన్న విభజన రేఖలు మాత్రమే ఉండాలి. వాటి ఆధారంగానే అన్ని రకాల ప్రయోజనాలు, కార్యక్రమాలు అమలు కావాలి. మొత్తంగా పదేళ్లుగా ఈ అంశాలపై ఊరిస్తూ వచ్చిన మోడీ ఇప్పటికైనా కఠిన నిర్ణయాలతో ముందుకు సాగితేనే దేశంలో అలజడి లేకుండా ప్రశాంతంగా సాగగలదు. జనాభ నియంత్రణ కేవలం హిందువులకే అన్న పద్దతిలో సాగడం మంచిపద్దతి కాదు. ఇకపోతే జమిలి ఎన్నికలకు ముందే జనాభా గణన చేపట్టాలి. దేశంలో ఆరోవేలుగా ఉన్న గవర్నర్ వ్యవస్థలను రద్దు చేయాలి. పంచాయితీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయాలి. ఎంపిటిసిలు, జడ్పీటీసీల వ్యవస్థలను ఎత్తేయాలి. పంచాయితీలకే గ్రామాల అభివృద్ధి బాధ్యతను చట్టబద్దంగా అప్పగించాలి. కేంద్రం నిధులు విడుదల చేస్తున్నా..అవి సక్రమంగా వినయోగించడం లేదు. దీంతో గ్రామాలు ఏమాత్రం అభివృద్ధి చెందకుండా వట్టి పోతున్నాయి. ఇకపోతే వచ్చే ఏడాది జనగణన పక్రియను చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో పలు అంశాలు తెరపైకి వస్తున్నాయి. అందు లో ఒకటి మహిళా రిజర్వేషన్ చట్టం కాగా, రెండోది లోక్సభ నియోజకవర్గాల పునర్విభజన అంశం. వీటిపై స్పష్ట రావాల్సి ఉంది. ఈ పార్లమెంట్ సమావేశాల్లో వీటిపై చర్చకు బిజెపి సిద్దంగా ఉందా లేదా అన్నది ముఖ్యం.